తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :229 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 02 సోమవారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

## ప్రభుత్వ ఏర్పాటుపై బీజేపీదే తుది నిర్ణయం..

### తేల్చేసిన ఏక్‌నాథ్ షిండే..

తెలుగు వెలుగు ప్రతినిధి



ప్రభుత్వ ఏర్పాటు విషయంలో శివసేన నుంచి పూర్తి మద్దతు ఉంటుందని మహారాష్ట్ర సీఎం ఏక్ నాథ్ షిండే చెప్పారు. బీజేపీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని తెలిపారు.మహారాష్ట్ర సీఎం పదవిపై రాష్ట్ర ఆపద్ధర్మ సీఎం ఏక్ నాథ్ షిండే పెదవి విప్పారు. అధికార మహాయుతి కూటమిలోని మూడు మిత్ర పక్షాల మధ్య సమన్వయ లోపం లేదని కొట్టి పారేశారు. ప్రభుత్వంలో అధికార పంపిణీపై తన పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆదివారం తెలిపారు. ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ తర్వాత ఆరోగ్య కారణాల పేరుతో ఏక్ నాథ్ షిండే తన సొంతూరికి వెళ్లారు. ఆదివారం ఠాణేకు బయలుదేరడానికి ముందు మీడియాతో మాట్లాడుతూ ఏక్ నాథ్ షిండే తన ఆరోగ్యం బాగానే ఉందన్నారు.

వివరాలు 2లో

### వినియోగదారులకు షాక్ ఇచ్చిన

## చమురు కంపెనీలు..

### వరుసగా ఐదోసారి సిలిండర్ ధర పెంపు..

తెలుగు వెలుగు ప్రతినిధి

చమురు కంపెనీలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. వాణిజ్య సిలిండర్ ధరను పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధర రూ.16.50 పెరిగింది. పెరిగిన ధరలు ఆదివారం నుంచి అమలులోకి వచ్చాయి. పెంపు తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1818.50కి పెరిగింది. ధరలు పెరుగడం వరుసగా ఇది ఐదోసారి. అలాగే, ఐదు కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్ ధరపై రూ.4 వరకు పెంచింది.

వివరాలు 2లో



### నవంబరు మాసంలో జీఎస్టీ వసూళ్లు

## రూ.1.82 లక్షల కోట్లు

- గతేడాది నవంబరు జీఎస్టీ వసూళ్లతో పోల్చితే 8.5 శాతం పెరుగుదల
- 2023 నవంబరులో 1.68 లక్షల కోట్ల జీఎస్టీ వసూలు
- ఈ ఏడాది నవంబరులో దేశీయ లావాదేవీలతో అత్యధిక వసూళ్లు

తెలుగు వెలుగు ప్రతినిధి




నవంబరు నెలకు సంబంధించిన జీఎస్టీ వసూళ్ల వివరాలను కేంద్రం నేడు వెల్లడించింది. నవంబరు మాసంలో జీఎస్టీ వసూళ్లు రూ.1.82 లక్షల కోట్లు అని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

వివరాలు 2లో



## ఐసీసీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన జై షా

- అత్యంత చిన్న వయసులో
- ఐసీసీ ఛైర్మన్ గా జై షా
- జై షా వయసు 35 సంవత్సరాలు
- అన్నీ తానై భారత క్రికెట్ ను నడిపిస్తున్న షా

తెలుగు వెలుగు ప్రతినిధి

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కార్యదర్శి అయినప్పటికీ, భారత క్రికెట్ దశ దిశ అన్నీ తానై నడిపిస్తున్న జై షా...

వివరాలు 2లో



### కేంద్రంపై కేజ్రీవాల్ సంచలన

## ఆరోపణలు

- ప్రజలను కాపాడాలని అడిగితే తనపై దాడులు చేయిస్తున్నారని ఫైర్
- ఢిల్లీలో శాంతిభద్రతలను గాలికి వదిలేసిందంటూ కేంద్రంపై మండిపాటు
- శనివారం తనపై జరిగిన దాడిని ప్రస్తావిస్తూ అమిత్ షాపై విమర్శలు
- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరితోనూ పొత్తుపెట్టుకోబోమని వివరణ

తెలుగు వెలుగు ప్రతినిధి

ఢిల్లీలో శాంతిభధ్రతలు క్షీణించాయని, ప్రజలను కాపాడాలని అడిగినందుకు కేంద్ర ప్రభుత్వం తనను టార్గెట్ చేసిందని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్

వివరాలు 2లో




## హామీలు నెరవేర్చకుండా.. విజయోత్సవాలా..?

### రేవంత్ సర్కారుపై కిషన్‌రెడ్డి ఫైర్

తెలుగు వెలుగు ప్రతినిధి

గత ఏడాది కాలంగా మార్పు పేరుతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని కత్రియ హెూటల్ వేదికగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ ఛార్జిషీట్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల పేరు చెప్పి.. 66 మోసాలకు పాల్పడిందని విమర్శించారు. తెలంగాణలో మార్పు రావాలి.. కాంగ్రెస్ కావాలనే నినాదంతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని ప్రభుత్వంలోకి వచ్చి ఏడాది పూర్తయ్యిందన్నారు. సంవత్సర కాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు.వంద రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ మాట తప్పిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదని.. కాంగ్రెస్ విజయోత్సవాలను చూసి ప్రజలంతా ఆశ్చర్యపోతున్నారన్నారు. విజయోత్సవాల పేరుతో కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. హామీలు నెరవేర్చకుండా సంబురాలేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అలవికాని హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక ప్రజలను వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారు. రుణమాఫీ ఇప్పటి వరకు రైతులందరికీ కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా 15వ ఆర్థిక ప్రణాళిక సంఘం నుంచి నిధులు ఇస్తుందని.. ఇందులో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రజలు ఆందోళనలో ఉన్నారని.. ప్రజా ఉద్యమాల ద్వారానే వారికి బుద్ధి చెప్పాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలపై చర్చకు తాము సిద్ధమేనన్నారు. రాష్ట్రంలో చేస్తున్న కులగణను బీజేపీ వ్యతిరేకించడం లేదన్నారు. పరిశ్రమల కోసం రైతులను ఒప్పించి భూములను తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాల్లోపే చర్లపల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభించనున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీలు డీకే అరుణ, రఘునందన్, ఈటల రాజేందర్, నగేశ్, ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, రామారావు పాటిల్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పాల్వాయి హరీష్, పైడి రాకేశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

●రైతుబంధును ఎవరు ఎగ్గొట్టారో ప్రజలకు తెలియదా? ●ఆరు నూరైనా రైతు బంధు ఆపని కేసీఆర్ ఎక్కడా? ●ఏడాదిలోనే చేతులెత్తేసిన నువ్వెక్కడ ? ●రూ.72,815 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేసిన ●రైతు బాంధవుడు కేసీఆర్● పైన పటారం లోన లొటారం, నీ పాలనంత డంబాచారం. ●రేవంత్‌పై హరీశ్‌రావు మండిపాటు

## సుపరిపాలన అంటూ డబ్బా కొట్టుకుంటున్నడు..



తెలుగు వెలుగు ప్రతినిధి

కాంగ్రెస్ ఏడాది పాలన అన్నిరంగాల్లో విఫలమైందని.. ఈ సర్కారు ఉత్త బేకారు ఉందని ప్రజలు అనుకుంటున్నారని హరీశ్‌రావు విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు, అసత్య ప్రచారంపై ఆయన మండిపడ్డారు. ఎవరు మెచ్చుకునే పరిస్థితి లేదు గనుక, ముఖ్యమంత్రి తన భుజం తానే తట్టుకుంటున్నాడని.. మాది సుపరిపాలన అంటూ డబ్బా కొట్టుకుంటున్నాడని విమర్శించారు. నీది సుపరిపాలన అని ప్రజలు చెప్పాలని.. నువ్వు కాదు రేవంత్ రెడ్డి అన్నారు. నీ అపరిపక్వత నీ అసమర్ధత, నీ ప్రతికూల వైఖరితో రాష్ట్రంలో నేడు అన్నిరంగాల్లో ప్రతికూల వాతావరణం నెలకొన్నదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము మంచి ఆర్థిక వృద్ధితో రాష్ట్రాన్ని అప్పగిస్తే.. నీ రాక తర్వాత ఆశించిన మేరకు ఆర్థిక వృద్ధి రేటు పెరగలేదన్నారు. వృద్ధిరేటు పెంచే సత్తా లేదు.. సంపద పెంచలేక, ప్రజలకు పంచలేక నోటికి వచ్చినట్లు వాగుతున్నావంటూ మండిపడ్డారు. నెపం ప్రతిపక్షం మీదకు నెట్టుతున్నావని.. ఆడరాక మద్దెల ఓడు అనే సామెతకు నీ మాటల్ని మించిన నిదర్శనం లేదంటూ ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి ఆదాయం పెంచే సత్తా లేదని.. ఇచ్చిన హామీలు అమలు చేసే చిత్తశుద్ధి, ప్రజలకు వాస్తవం చెప్పే దమ్ము లేదని విమర్శించారు.

వివరాలు 2లో

తెలుగు జాతీయ దినపత్రిక
తెలంగాణ తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## సాగు సడుగులు ఇరిగిపాయె!

మన దేశంలో ఎక్కువమంది ప్రజలు వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే, రైతులు బాగుంటే అందరూ బాగున్నట్టేనని పరిగణిస్తాం. పారిశ్రామిక అభివృద్ధి కూడా సాగు పురోగతిపైనే ఆధారపడి ఉంటుంది. ఎన్నికల జయాపజయాలు గ్రామీణ ఓటర్ల చుట్టే తిరుగుతాయి. రైతు సంక్షేమం, పంట దిగుబడి, మద్దతు ధర మొదలైన అంశాలపై చిత్తశుద్ధి గల నాయకులు దృష్టిపెట్టి దిగుబడి ఎక్కువగా రావాలని కోరుకుంటారు. అందుకోసం నేతలకు వ్యవసాయంలోని లోటుపాట్లు తెలిసి ఉండాలి. స్వయంగా రైతు అయిన కేసీఆర్‌కు రైతు కష్టాలు, సమస్యలు క్షుణ్ణంగా తెలుసు. అందుకే తన హయాంలో రైతు సమస్యలు పరిష్కరించగలిగారు. పదేండ్ల పాలనలో రైతాంగానికి కేసీఆర్ ఎన్నో ప్రత్యేక సదుపాయాలు కల్పించి తెలంగాణ సస్యతను వృద్ధి చేశారు.

ఏవో కథలు చెప్పి గ్రామీణ ఓట్లను కొల్లగొట్టే వారితోనే వ్యవసాయ రంగానికి తీరని నష్టం వస్తున్నది. రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని నేనూ రైతునే అని చెప్పి, కొత్త ఆశలను రేకెత్తించి రేవంత్‌రెడ్డి తెలంగాణకు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఏడాది పాలనలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురై మొదట మోసపోయినవారు రైతులే. రైతు శ్రేయోభిలాషి కేసీఆర్‌కు, రేవంత్‌కు ఎలాంటి పోలిక లేదు. ప్రస్తుతం అన్ని పార్టీల లీడర్లలో సాగు జ్ఞానం ఉన్నవారు కేసీఆర్ తర్వాత ఒక్కరు కూడా కానరారు. అందుకే, ఈ ఇద్దరి పాలనలను పోల్చిచూస్తే సాగు రంగానికి కలిగిన మేలు రీత్యా చెప్పరాని అంతరం ఉన్నది. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు పథకాలనే పేరు మార్చి, సొమ్ము పెంచి హైజాక్ చేశారు కాంగ్రెస్ పెద్దలు. చివరికి 'ఉండబట్టలేక ఓటేస్తే ఉన్న బట్ట ఊడిపోయింది' అన్నట్టు కేసీఆర్ హయాంలో అందిన సాయం కూడా రైతులకు దక్కకుండా పోయింది.

2018, కేసీఆర్ పాలనలో మొదలైన రైతుబంధు 11వ విడతగా 2023, 26 జూన్ నాడు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,790 కోట్లు జమయ్యాయి. డిసెంబర్‌లో కాంగ్రెస్ పాలన మొదలైంది. ఇప్పటివరకు మూడు పంటలకు అందవలసిన బంధు సాయం ఆగిపోయింది. రైతుభరోసా ఒక్క సీజన్ ఎగ్గొడితే సుమారు రూ.8 వేల కోట్ల రైతుల సొమ్మును కొట్టేసినట్టే. అర్హులైన రైతుల లెక్క నెలరోజుల్లో తీస్తామని రేవంత్‌రెడ్డి చెప్పి పదకొండు నెలలవుతున్నది.

జనవరిలో నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో రైతుభరోసాపై సీఎం రేవంత్‌రెడ్డి కొత్త విధి విధానాలు ఉంటాయన్నారు. కొత్త మార్గదర్శకాలతో వానకాలపు పంట నుంచి రైతులకు పెట్టుబడి సాయం అందుతుందన్నారు. జూలై, 2న రైతుభరోసా విధివిధానాల కోసం సబ్ కమిటీ నియమించబడింది. జూలై 15 నాటికి నివేదిక అందజేయాలని, కౌలు రైతులను కూడా అందులో చేర్చేలా చూడాలని ప్రభుత్వం సబ్ కమిటీని కోరినట్టు వార్తల్లో వచ్చింది. ఆ తేదీని, విషయాన్నీ పట్టించుకోని కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క జూలై 30 నాడు హన్మకొండలో రైతుభరోసాపై వర్క్‌షాప్ నిర్వహిస్తూ అభిప్రాయ సేకరణ చేస్తున్నామన్నారు. మరో మూడు నెలల తర్వాత అక్టోబర్ 20న వ్యవసాయ మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. 'రాష్ట్ర మంత్రివర్గ సబ్ కమిటీ నివేదిక వచ్చాకే, రైతుభరోసాపై విధి విధానాలు ఫైనల్ కాగానే, రాబోయే పంట సీజన్ నుంచి రైతుల ఖాతాల్లో పంట సాయం వేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెట్టుబడి సాయం అందించడమే రాష్ట్ర సర్కార్ లక్ష్యం. దీనికనుగుణంగా క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక రూపొందిస్తుంది' అని అన్నారు.

సాగులో ఉన్న భూములకే తమ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా సొమ్ము ఇస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈ మాటలను చెప్తూ ఇప్పటికి రెండు పంట కాలాలు దాటేశారు. యాసంగి పంటలకు కూడా రంగం సిద్ధమౌతున్నా కమిటీ రిపోర్టు వచ్చేలా లేదు. కమిటీ కోతలతో ఆఖరికి మిగిలే వారెందరో, వారికి అందే సొమ్మెంతో అనే నైరాశ్యం ఇప్పటికే రైతుల్లో ఆవరించింది.

రేవంత్‌రెడ్డిని రైతులు నమ్మకపోవడానికి పంట రుణమాఫీయే పెద్ద కారణం. ఇచ్చేశామని సీఎం అంటే, ఇస్తాం.. ఇస్తాం.. అని సాగు మంత్రి అంటున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్నింటి కన్నా పెద్ద దగాగా పంట రుణాల మాఫీ నిలుస్తుంది. వంద రోజుల్లో ఒకే దెబ్బకు రూ.2 లక్షల రుణమాఫీ అని చెప్పి, అడ్డగోలు నిబంధనలతో, అరకొర చెల్లింపులతో రైతుల ఆశలను ఖూనీ చేశారు. ఇప్పటికీ అదే డొంక తిరుగుడు సమాధానాలు చెప్తున్నారు. ఆగస్టు 15 నాటికి రూ.18 వేల కోట్లు మాఫీ చేశాం, ఇంకా 20 లక్షల మందికి అమలుచేస్తాం. రూ.2 లక్షల లోపు రుణాలుండి, నిర్ధారణ కాని రైతు కుటుంబాలను గుర్తించి, డిసెంబర్‌లోగా వారికి రుణమాఫీ చేస్తామన్నారు. తెల్ల రేషన్‌కార్డు లేని మూడు లక్షల మందికి కుటుంబ గణన లెక్కలు వచ్చాక రుణమాఫీ చేస్తామని చెప్పారు. రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్నవారు అదనపు డబ్బులు కడితేనే మాఫీ చేస్తామని, దీనికి షెడ్యూల్ ఖరారు చేస్తామని సాగు మంత్రి నెల కిందట అన్నారు. ఏడాది సంబురాల నాటికి కూడా రుణమాఫీ పూర్తికాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్ఠగా భావించాలి.

రైతులకిచ్చిన మరో కాంగ్రెస్ హామీ పంటల బీమా. పీఎం ఫసల్ బీమా యోజన సీఈవోతో మార్చి 1న సీఎం సమావేశమై వచ్చే సీజన్ పంటలతో బీమాను చేపడతామన్నారు. ఖరీఫ్ పంటలకు వర్తింపజేస్తామన్న మాట డొల్లగా తేలిపోయింది. రాష్ట్రంలో పంటల బీమాను వచ్చే యాసంగి నుంచి అమలు చేస్తామని, రైతుల తరఫున సర్కారే ప్రీమియం చెల్లిస్తుందని మంత్రి తుమ్మలతో పాటు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి కూడా ఈ మధ్య అన్నారు. పంటకాలం మొదలైనా ఇప్పటికీ దీనిపై ఎలాంటి విధి విధానాల రూపకల్పన జరగలేదు.

# సుపరిపాలన అంటూ డబ్బా కొట్టుకుంటున్నడు..

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పాలన ఎట్లుందంటే.. ముందు దగా, వెనుక దగా, కుడి ఎడమల దగా దగా అన్న శ్రీశ్రీ కవితలా ఉందన్నారు. రూ.7లక్షలకోట్ల అప్పు అని ఏడాది కాలం నుంచి చెప్పిన అబద్ధం మళ్లీ మళ్లీ చెబుతున్నారంటూ ఫైర్ అయ్యారు. అబద్దాలు ప్రచారం చేస్తే గోబెల్స్ ప్రచారం అంటారని.. గోబెల్స్‌ని మించిన రేబెల్స్ ప్రచారం నీది అంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం దాచిందని అసత్య ప్రచారం చేస్తున్నావని.. ప్రభుత్వం అట్ల దాచే అవకాశమే ఉండదు రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డారు. అప్పులు బహిరంగ రహస్యమేనని.. గణాంకాలన్నీ పబ్లిక్ డొమైన్‌లో ఉంటాయన్నారు. ప్రతీ ఏటా అసెంబ్లీలో ప్రవేశపెట్టే కాగ్ నివేదికల్లో ఉంటాయన్నారు. ఆ నాడు సీఎల్పీ లీడర్‌గా ఉన్న భట్టి విక్రమార్కకు రాష్ట్ర అప్పులు ఎంతో, ఆదాయం ఎంతో తెలియదా? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న మొత్తం అప్పు రూ.4,26,499 కోట్లు అని అసెంబ్లీ వేదికగా లెక్కలతో సహా నిరూపించానన్నారు. ఇప్పటికీ అదే సవాల్ చేస్తున్నానన్నారు. నా వాదనలో సత్యం ఉందని.. సత్యాన్ని ఎదుర్కునే శక్తి నీకు లేదని.. ఆర్థిక మంత్రికి లేదన్నారు. తోచిన అబద్ధమల్లా చెప్పి ప్రజల్ని తొవ్వ తప్పిద్దామనే తొండి బుద్ధి మీది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఛానల్ వేదికగా కూర్చుందామని.. ఏ ఆర్థిక నిపుణులతో కూర్చుందామో చెప్పు.. తప్పించుకోవద్దన్నారు. నీపేరే ఎగవేతల రేవంత్ రెడ్డి అని.. రైతుబంధును ఎవరు ఎగ్గొట్టారో ప్రజలకు తెలియదా? అంటూ ప్రశ్నించారు. ప్రజల విజ్ఞత మీద నీకు చాలా తక్కువ అభిప్రాయం ఉందన్నారు. మోసం చేసుడు నీకలవాటు, మోస పోవుడు ప్రజలకు అలవాటు అనే కదా నీ నమ్మకం అంటూ తీవ్రంగా స్పందించారు. గత ఎన్నికలకు ముందు రైతుబంధు కోసం 7,200 కోట్ల నిధులు సిద్ధం చేసి రైతుల ఖాతాల్లో వేసేందుకు ఎన్నికల కమిషన్ పర్మిషన్ తీసుకున్నామని.. తెల్లవారితే ఖాతాల్లో వేస్తామని తొర్రూరు సభలో స్వయంగా నేనే ప్రకటించానన్నారు. రైతుబంధు ఖాతాల్లో పడితే నీకు ఓట్లు డబ్బాలో పడవని భయమై, దుర్మార్గంగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు ఆపింది నువ్వేనన్నారు. నోటికి కాడికి వచ్చిన బుక్కను ఎగ్గొట్టిన పాపాత్ముడివి నువ్వు అంటూ మండిపడ్డారు. ఇప్పుడైతే రూ.10వేలు, మేమొస్తే రూ.15వేలు అని రైతులను ఊరించి, నమ్మించి ఓట్లు కొల్లగొట్టిన ఘరానా మోసగాడివి నువ్వు అంటూ ఘాటుగా స్పందించారు. పార్లమెంట్ ఎన్నికల ముందు మేము నిలదీస్తే విధిలేక మేము సిద్ధం చేసిన నిధులతో రైతుల ఖాతాల్లో 5వేలే వేశామని.. 7500 ఎందుకు వేయలేదంటూ నిలదీశారు. నిజాయతీ ఉంటే సమాధానం చెప్పాలన్నారు. మొన్న వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టినవని.. రైతుబంధును ఆపింది నువ్వు, లేని ఆశలు రేపింది నువ్వు, తీరా అధికారంలోకి వచ్చి ఎగవేసింది నువ్వు.. ఎగ్గొట్టింది మేమా నువ్వా? అంటూ ఫైర్ అయ్యారు. అబద్దానికి అంగీ లాగు వేస్తే అచ్చం రేవంత్ రెడ్డి లెక్కనే ఉంటదని ప్రజలు అనుకుంటున్నారన్నారు. వరుసగా రెండు సంవత్సరాలు కరోనా వచ్చి రాష్ట్ర పరిస్థితి అతలాకుతలం అయిపోయినా కేసీఆర్ రైతు బంధును ఆపలేదని గుర్తు చేశారు. మా హయాంలో మొత్తం 11 విడతల్లో రూ.72,815 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేసిన రైతు బాంధవుడు కేసీఆర్ అన్నారు. ఆరు నూరైనా రైతు బంధు ఆపని కేసీఆర్ ఎక్కడా? ఏడాదిలోనే చేతులెత్తేసిన నువ్వెక్కడ ? కేసీఆర్ పేరు ఉచ్చరించే నైతికత కూడా నీకు లేదన్నారు. నీకు దమ్ముంటే, రైతుల మీద నిజమైన ప్రేమ ఉంటే.. నీది నిజమైన ప్రజాపాలనే అయితే సంపూర్ణ రుణమాఫీతో పాటు, వరంగల్ డిక్లరేషన్ తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. అప్పుడు చెయ్యి రైతు పండుగను.. అప్పుడు నీ పరిపాలన విజయోత్సవాలు చేయి అంటూ హితవు పలికారు. ్న పైన పటారం లోన లొటారం, నీ పాలనంత డంబాచారం.. ఆ డంబాచారంలో భాగమే రైతు పండుగ, విజయోత్సవాలన్నారు. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి రైతుబంధును ఆపిన విషయం, అధికారంలోకి వస్తే 15వేలు ఇస్తామని చెప్పిన విషయం.. నీకు గుర్తులేకపోవచ్చు రేవంత్ రెడ్డి. ఆ ఫిర్యాదు కాపీ, ఎన్నికల కమిషన్ ఆదేశాలను, మీరు మాట్లాడిన వీడియోను పంపుతున్నా చూడాలన్నారు.

# కేంద్రంపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి

అర్వింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఢిల్లీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళితే పరిష్కారం చూపిస్తుందని తాను భావించానని కేజ్రీవాల్ చెప్పారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించి చర్యలు చేపడతారని భావించా కానీ తననే టార్గెట్ చేస్తారని, ఇలా దాడులు చేపిస్తారని అనుకోలేదని మండిపడ్డారు. శనివారం సాయంత్రం మాలవీయ నగర్ లో పాదయాత్ర చేసిన కేజ్రీవాల్ పై ఓ వ్యక్తి దాడికి ప్రయత్నించిన విషయం తెలిసిందే. చేతిలోని లిక్విడ్ ను కేజ్రీవాల్ పైకి విసిరాడు. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం పోలీసులు ఆ వ్యక్తిని విచారిస్తున్నారు. తాజాగా ఈ ఘటనను ప్రస్తావిస్తూ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాగా, వచ్చే ఏడాది జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో కానీ కూటమిలోని ఇతర పార్టీలతో కానీ ఆప్ కలిసి పోటీ చేసే అవకాశం ఉందా అని మీడియా ప్రశ్నించగా... అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఎవరితోనూ పొత్తు పెట్టుకోదని, ఆ దిశగా ఇప్పటి వరకు ఎలాంటి ప్రయత్నం తాము చేయలేదని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని వివరించారు. కేజ్రీవాల్ కు మాత్రమే ఇలా జరుగుతుందేంటి?: బీజేపీ లీడర్ సెటైర్లు ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ పై శనివారం జరిగిన దాడిని, దీనిపై ఆయన కేంద్రంపై చేసిన ఆరోపణలను బీజేపీ ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవ ఖండించారు. కేజ్రీవాల్ కు మాత్రమే ఇలాంటి ఘటనలు జరుగుతాయి ఎందుకని అంటూ ఢిల్లీ వాసులు ఆశ్చర్యానికి గురవుతున్నారని ఎద్దేవా చేశారు. మాలవీయ నగర్ లో కేజ్రీవాల్ పై జరిగిన లిక్విడ్ దాడి ఆప్ చేసిన స్టంట్ అని, ప్రజల్లో సింపతీ పొందేందుకు ఆ పార్టీ స్వయంగా ఈ ప్లాన్ చేసిందని సచ్ దేవ ఆరోపించారు. కేజ్రీవాల్ పై పోసింది నీళ్లే తప్ప ఆప్ నేతలు ఆరోపిస్తున్నట్లు స్పిరిట్ కాదని వివరించారు. ఈ విషయంపై పోలీసులు స్పష్టత ఇచ్చారని సచ్ దేవ గుర్తుచేశారు.

# ఐసీసీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన జై షా

మొదటి పేజీ తరువాయి

ఇప్పుడు ఐసీసీ పీఠాన్ని అధిష్ఠించారు. ఐసీసీ నూతన చైర్మన్ గా ఆయన ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. జై షా ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. ప్రస్తుతం జై షా వయసు 35 ఏళ్లు కాగా... ఐసీసీ చైర్మన్ పదవిని చేపట్టిన అత్యంత పిన్న వయస్కుడిగా ఘనత అందుకున్నారు. అంతేకాదు, ఐసీసీ పీఠం ఎక్కిన ఐదో భారతీయుడు జై షా. ఇప్పటివరకు ఐసీసీలో భారత్ కు ప్రముఖ స్థానం దక్కుతూ వస్తోంది. గతంలో జగ్మోహన్ దాల్మియా (1997-2000), శరద్ పవార్ (2010-12) ఐసీసీ అధ్యక్షులుగా పనిచేయగా... ఎన్ శ్రీనివాసన్ (2014-15), శశాంక్ మనోహర్ (2015-2020) ఐసీసీ చైర్మన్లుగా వ్యవహరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తనయుడైన జై షా... 2009లో క్రికెట్ పాలనా వ్యవహారాల్లో తన ప్రస్థానం ప్రారంభించారు. గుజరాత్ క్రికెట్ సంఘం సంయుక్త కార్యదర్శిగా పనిచేసిన షా... అహ్మదాబాద్ లో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంను నిర్మించడంలో కీలకపాత్ర పోషించారు. 2019లో బీసీసీఐ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగానూ, ఐసీసీ ఆర్థిక, వాణిజ్య వ్యవహారాల కమిటీ చైర్మన్ గానూ వ్యవహరించారు. కాగా, 2020 నవంబరు నుంచి ఐసీసీ చైర్మన్ గా గ్రెగ్ బార్ క్లే వ్యవహరించారు. ఇప్పుడు బార్ క్లే స్థానంలో జై షా ఐసీసీ పగ్గాలు అందుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్లో అత్యున్నత పదవిని చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని జై షా తెలిపారు. తనకు మద్దతిచ్చిన ఐసీసీ బోర్డు డైరెక్టర్లకు, సభ్య దేశాల క్రికెట్ బోర్డులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు.

# వినియోగదారులకు షాక్ ఇచ్చిన చమురు కంపెనీలు..

మొదటి పేజీ తరువాయి

ఇక గృహ వినియోగ 14.2 కిలోల సిలిండర్ ధరలను మాత్రం పెంచలేదు. గత నెలల ప్రారంభంలో కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ లిండర్ ధరను రూ.62 పెంచగా.. అక్టోబర్ 1న రూ.48.5 పెరిగి రూ.1,740కి చేరింది. ఆగస్ట్ 1న సిలిండర్‌పై రూ.6.5 పెరిగింది. సెప్టెంబర్ 1న రూ.39 పెరిగింది. ఇప్పటికే పెరిగిన ధరలతో అందరూ ఇబ్బందులుకు గురవుతున్నారు. పెళ్లిళ్ల సీజన్‌లో సిలిండర్ల ధరల పెంపుదలతో ఎల్‌పీజీపై ఆధారపడే వాణిజ్య సంస్థలు, చిరువ్యాపారులపై భారీగా ప్రభావం పడే అవకాశం ఉన్నది. కమర్షియల్ ఎల్‌పీజీ ధరలు పెరిగినప్పటికీ డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలో మార్పులు చేయకపోవడం స్వల్పంగా ఊరటనిచ్చినట్లయ్యింది. అంతర్జాతీయ చమురు ధరల ట్రెండ్‌కు అనుగుణంగా ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరను ఆదివారం 1.45 శాతం పెంచారు. దేశ రాజధానిలో ఏవియేషన్ టర్బైన్ ఇంధనం (%ూఖీ%) ధర కిలోలీటర్‌కు రూ.1,318.12 పెరిగి రూ.91,856.84కి చేరింది. తాజాగా పెరిగిన ధరలతో కోల్?కతాలో రూ.1927, ముంబయిలో రూ.1771, చెన్నైలో రూ.1980, హైదరాబాద్‌లో రూ.2066 పలుకుతున్నది. ఇక డొమెస్టిక్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ.803 ఉండగా.. ఉజ్వల పథకం లబ్ధిదారులకు రూ.603కే అందుబాటులో ఉంది. ముంబయిలో రూ.802.50, చెన్నైలో రూ.818.50, హైదరాబాద్‌లో రూ.855 వద్ద కొనసాగుతున్నది.

# నవంబరు మాసంలో జీఎస్టీ వసూళ్లు రూ.1.82 లక్షల కోట్లు

మొదటి పేజీ తరువాయి

గతేడాది నవంబరుతో పోల్చితే జీఎస్టీ వసూళ్లలో 8.5 శాతం పెరుగుదల నమోదైనట్టు వివరించింది. 2023 నవంబరులో రూ.1.68 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. ఈ ఏడాది నవంబరులో దేశీయ ఆర్థిక లావాదేవీల ద్వారానే అత్యధిక ఆదాయం లభించినట్టు కేంద్రం పేర్కొంది. నవంబరు జీఎస్టీ వసూళ్లలో సీజీఎస్టీ రూ.34,141 కోట్లు కాగా... రాష్ట్రాల జీఎస్టీ రూ.43,047 కోట్లు. అదే సమయంలో ఐజీఎస్టీ రూ.91,828 కోట్లు, సెస్ రూ.13,253 కోట్లు. భారత్ లో జీఎస్టీ ప్రవేశపెట్టాక ఇప్పటివరకు అత్యధిక వసూళ్లు అంటే ఈ ఏడాది ఏప్రిల్ లో వసూలైన జీఎస్టీ గురించే చెప్పాలి. 2024 ఏప్రిల్ లో రికార్డు స్థాయిలో రూ.2.10 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. ఈ ఏడాది అక్టోబరులో రూ.1.87 లక్షల కోట్ల జీఎస్టీ వసూలు కాగా.... ఇది రెండో అత్యుత్తమ జీఎస్టీ కలెక్షన్ గా ఉంది.

# ప్రభుత్వ ఏర్పాటుపై బీజేపీదే తుది నిర్ణయం..

మొదటి పేజీ తరువాయి

గత రెండున్నరేండ్లుగా సీఎం గానూ, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విశ్రాంతి లేకుండా పని చేయడం వల్ల ఇంటికెళ్లి విశ్రాంతి తీసుకున్నానని ఏక్ నాథ్ షిండే చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటు విషయంలో తన వైపు నుంచి ఎటువంటి అభ్యంతరాలు లేవని బీజేపీ అగ్ర నాయకత్వానికి హామీ ఇచ్చానని ఏక్ నాథ్ షిండే తెలిపారు. ప్రభుత్వ ఏర్పాటు విషయంలో శివసేన నుంచి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో హోంమంత్రి ఎవరికి ఇస్తారన్న విషయమై తదుపరి భేటీలో ఖరారవుతుందన్నారు. మరోమారు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగే సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. తమకు మెజారిటీ కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు జవాబుదారీగా ఉంటామని, ప్రతిపక్షానికి కాదన్నారు.

# హైదరాబాదులో ఆత్మహత్యకు పాల్పడిన కన్నడ నటి శోభిత

గచ్చిబౌలిలోని నివాసంలో ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్య

గతేడాది పెళ్లి చేసుకున్న శోభిత

తెలుగులో పలు సీరియళ్లు, సినిమాల్లో నటించిన వైనం

తెలుగు వెలుగు ప్రతినిధి

కన్నడ నటి శోభిత హైదరాబాదులో బలవన్మరణానికి పాల్పడింది. శోభిత గచ్చిబౌలి శ్రీరామ్ నగర్ లోని తన నివాసంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. శోభిత తెలుగులోనూ అనేక టీవీ సీరియళ్లలో నటించి గుర్తింపు తెచ్చుకుంది. కన్నడ టాలీవుడ్ లోనూ పలు చిత్రాల్లో నటించిన ఆమె, మరిన్ని అవకాశాల కోసం హైదరాబాదులోనే స్థిరపడింది. ఆమె తెలుగులో నటించిన తొలి చిత్రం ఫస్ట్ డే ఫస్ట్ షో. శోభిత 2023లో వివాహం చేసుకుంది. ఆమె భర్త పేరు సుధీర్. పెళ్లయిన ఏడాదికే ఆమె ఆత్మహత్య చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. పెళ్లయిన తర్వాత శోభిత సినిమాలకు దూరంగా ఉన్నట్టు తెలుస్తోంది. శోభిత స్వస్థలం కర్ణాటకలోని హాసన్ జిల్లా సకలేశపుర ప్రాంతం. హైదరాబాదులో పోస్టుమార్టం అనంతరం ఆమె మృతదేహాన్ని బెంగళూరు తరలించనున్నట్టు తెలుస్తోంది. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# కాంగ్రెస్ పై కరీంనగర్ బిజెపి "చార్జిషీట్"

## ప్రజలను మోసం చేశామని విజయోత్సవాలు చేసుకుంటున్నారా..?

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు...
అన్ గ్యారంటీ లు ..
బిఆర్ఎస్ బాటలోనే
కాంగ్రెస్ నడుస్తుంది...
బిజెపి జిల్లా అధ్యక్షుడు
గంగాడి కృష్ణారెడ్డి...

( తెలుగు వెలుగు ప్రతినిధి
కరీంనగర్ డిసెంబర్ 01)




కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలు, హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆదివారం రోజున కాంగ్రెస్ పై చార్జిషీట్ విడుదల చేసింది . బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి,పార్టీ శ్రేణులతో కలిసి చార్జి షీట్ విడుదల చేసి మాట్లాడారు.కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమకు ద్రోహం చేసిందన్న ఆగ్రహం ప్రజల్లో తీవ్రంగా ఉందన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ అభయ హస్తం మేనిఫెస్టో లోని హామీలు, ఆరు గ్యారంట ల అమలుపై కాంగ్రెస్ దాటవేత ధోరణి అవలంబిస్తుందన్నారు.అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ మాట తప్పిందని, నేడు ఆరు గ్యారంటీలు అన్ గ్యారెంటీగా మారాయన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల కోసం గత 11 నెల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరిట స్వీకరించిన దరఖాస్తులు ఏమయ్యాయని ఆయన సందర్భంగా ప్రశ్నించారు. ముఖ్యంగా మహిళలను మహాలక్ష్మి పథకంతో, రైతు భరోసాతో రైతులను, ఇందిరమ్మ ఇండ్ల పథకంతో నిరుపేదలను, యువ వికాసంతో విద్యార్థిని విద్యార్థులను, చేయుత పథకంతో పెన్షన్ దారులను , ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని , కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజానీకాన్ని దారుణంగా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అంటేనే నయ వంచన, మోసం అనే భావన ఏర్పడింద న్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై వ్యతిరేకతతో ఉంటే విజయోత్సవ సభలు నిర్వహించుకోవడం సిగ్గుచేటన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను , మోసాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్నారు.చార్జిషీట్ విడుదలకు ముందు జిల్లా సభ్యత్వ నమోదుపై రివ్యూ సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, ఎర్రబెల్లి సంపత్ రావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, కన్నబోయిన ఓదెలు జిల్లా అధికార ప్రతి బొంతల కళ్యాణ్ చంద్ర , ఎడమ సత్యనారాయణ రెడ్డి , అలివేలు సమ్మిరెడ్డి , దండు కొమురయ్య, పుప్పాల రఘు, కరివేద మహిపాల్ రెడ్డి, దుబాల శ్రీనివాస్, గౌతమ్ రెడ్డి , వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సురభి కాలనీవాసులకు అండగా ఉంటా..

## శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

మౌలిక సదుపాయాల
కొరకు శక్తివంచన
లేకుండా కృషి చేస్తా..
కార్పొరేటర్

తెలంగాణ తెలుగు వెలుగు
ప్రతినిధి శేరిలింగంపల్లి



శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలో ఇటీవల జరిగిన సురభి కళాకారుల సంక్షేమ సంఘం ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ ని శాలువతో ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..అసోసియేషన్ సభ్యులను ఉద్దేశించి నూతనంగా ప్రెసిడెంట్ లుగా ఎన్నికైన శేఖర్, వెంకట్ రెడ్డి మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదారీగా పని చేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు సీసీ రోడ్డు, ప్లే గ్రౌండ్ లో ఐమాస్ లైట్, తదితర డిమాండ్ లను సానుకూలంగా స్పందిస్తూ సాయిశక్తుల కృషి చేస్తానని అన్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగాల అధికారులను ఫోన్ లో ఆదేశించారు. సురభి కాలనీలో దాదాపుగా సీసీ రోడ్లు పూర్తవుగా మిగిలిన ఒకటి, రెండు బిట్ లను త్వరితగతిన పూర్తి చేయిస్తానని అన్నారు. అనంతరం సురభి కాలనీ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సురభి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్ ఏ చంద్రశేఖర్, ఆర్ వెంకట్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జయ కృష్ణ, సెక్రటరీ వెంకట భాను, జాయింట్ సెక్రటరీ జితేందర్ రెడ్డి, ట్రెజరర్ సుధ, గౌరవ సలహాదారులు సుబ్బారావు, ఆర్ కోదండరావు, మాజీ సెక్రటరీ రమణ కుమార్, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.లి

# రైతు పండుగను రైతులు జరుపుకోవాలి కాంగ్రెస్ నాయకులు కాదు

## ప్రభుత్వ అసమర్థపాలనను కప్పిపుచ్చుకునేందుకే రైతుపండుగా





సంవత్సర ప్రజాపాలన నిర్వీర్యం
ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు
ఉత్తుత్తివే
వికారాబాద్ అభివృద్ధికి నయాపైస
విడుదల చేయలేదు
వికారాబాద్ నియోజకవర్గ
కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ
ఇంచార్జ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర
కార్యదర్శి పెద్దింటి నవీన్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి
డిసెంబర్ 01 తెలుగు వెలుగు:

రైతు పండుగను రైతులు జరుపుకోవాలి కానీ కాంగ్రెస్ నాయకులు కాదని వికారాబాద్ బిజెపి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెద్దింటి నవీన్ కుమార్ దెప్పి పొడిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన ప్రజలకు ఏమి చేయలేక చేతులెత్తేసిన అసమర్థ ప్రభుత్వమని ఘాటుగా స్పందించారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు వికారాబాద్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెద్దింటి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వికారాబాద్ నుండి మోమిన్ పెట్ మర్పల్లి బంట్వారం కోటిపల్లి ధారూర్ వికారాబాద్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దింటి నవీన్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంవత్సర పాలనలో ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా పూర్తిగా నెరవేర్చలేని ప్రభుత్వమని దుయ్యబట్టారు. రైతులకు మేలు చేశామని జబ్బలు చేర్చుకోవడం కాంగ్రెస్ నాయకులకే చెల్లిందని ఆయన దెప్పి పొడిచారు. రైతుబంధు రాలేక రైతులు పలు గ్రామాలలో ఆందోళన చేపడుతున్నా పట్టించుకోని చేతకాని ప్రభుత్వమని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో మొదటి సంవత్సరములోనే చేతకాని ప్రభుత్వం గా కీర్తి ప్రతిష్టలు సాధించుకున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతవరకు వికారాబాద్ అభివృద్ధికి ఒక్క నయా పైసా కూడా తేలేని అసమర్థ పాలకులు ఉన్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్లమెంట్ విప్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కె.మాధవ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి, కోటిగారి శివరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు పాండు గౌడ్, కెపి రాజు, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులపై దాడులకు, బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు

హైదరాబాద్:డిసెంబర్ 01 తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రభుత్వ అధికారుల రక్షణ కు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులపై రాజకీయ నాయకులు బెదిరింపులకు పాల్పడిన దాడులు చేసిన కఠిన చర్యలు తీసుకోవా లని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది,విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులను భయభ్రాంతు లకు గురిచేయడమే కాకుండా విధులకు ఆటంకం కలగజేస్తూ దాడులకు దిగే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు తెలిసింది,ఉద్యోగులను బెదిరించేలా పొలిటికల్ లీడర్లు చేస్తున్న కామెంట్స్ ను కూడా రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకున్నది,ఇప్పటికే ఉన్న సెక్షన్ల కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. లగచర్ల, దిలావర్‌పూర్ ఘటనలతో పాటు సిరిసిల్ల కలెక్టర్‌పై కేటీఆర్ వ్యాఖ్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆఫీసర్లపై దాడి చేసినా, బెదిరించినా రెండేళ్ల పాటు జైలుశిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది....




# ఎఫ్ బి ఐ డైరెక్టర్ గా భారత సంతతికి చెందిన

## కశ్యప్ పటేల్

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

భారత సంతతికి చెందిన కశ్యప్ పటేల్ (కాష్ పటేల్)కు డొనాల్డ్ ట్రంప్ కీలక బాధ్యతలు అప్పగించారు. ఆయనను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్,బి,ఐ) డైరెక్టర్ గా నియమించనున్నట్లు ప్రకటించారు. కశ్యప్ అమెరికాలో అవినీతి నిర్మూలనకు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. కశ్యప్ కుటుంబ మూలాలు గుజరాత్లో ఉన్నాయి 1980లో న్యూయార్క్ లో జన్మించినఆయన నేషనల్ సెక్యూరిటీ, కౌంటర్ టెర్రరిజం విభాగాల్లో పని చేశారు.



# రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న

## డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్

### అధునాతన వ్యవసాయ పద్ధతుల గూర్చి విశ్లేషణ .

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సు, రైతు పండగ కార్యక్రమంలో బాగంగా రెండు లక్షల రూపాయల రుణ మాఫీ కార్యక్రమాన్ని రేవంత్ రెడ్డి రైతుల ఖాతాలో నేడు జామ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన రైతు అవగాహన అధునాతన పద్ధతుల్లో వ్యవసాయం ఎలా చేయాలి అనే విషయాల పైన వివిధ రకాల పంటలు యంత్రాలు ఆధునికత వ్యవసాయం గూర్చి వివరణ కోసం ఏర్పాటు చేసిన స్థాళ్ళల్లో తిరుగుతూ అక్కడి నిపుణులతో చర్చించి ఏ ఏ యంత్రాలు రైతు నీ రాజు గా చేయడానికి ఉపయోగ పడతాయి వాటిని ఎలా ఉపయోగించాలి అనే అంశాలను చర్చించి యిలాంటి కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల రైతుల కొరకు గ్రామీణ ప్రాంతాల్లో సంచార వాహనాలు ఏర్పాటు చేసి రైతులకు మరింత చేరువ అయ్యేలా కృషి చేయాలని కోరారు.అలంపూర్ నియోజక వర్గ రైతుల శ్రేయస్సు కోసం నీటి వసతిని కల్పించడం తో పాటు యిలాంటి అధునాతన వ్యవసాయ పద్ధతులను సైతం వారికి చేరవేసే దిశగా ఆలోచన చేస్తాను అని సంపత్ కుమార్ తెలిపారు.








# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ టౌన్ సమితి ఆధ్వర్యంలో నెహ్రూ పార్కు నందు కల్తీ కళ్ళ దుకాణాల అనుమతులు రద్దు చేయాలి

( తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

తాడిపత్రి పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ! తాడిపత్రి ప్రాంతంలో కల్తీ కళ్ళు దుకాణాలను అనుమతులు ఏ విధంగా ప్రభుత్వం అధికారులు, ఎక్స్చేంజ్ అధికారులు ఇస్తారు.ఎక్స్చేంజ్ అధికారులను ఒకటి అడుగుతున్నాం, తాడిపత్రి ప్రాంతంలో ఎక్కడ ఈత చెట్ల వనం ఉన్నది చెప్పండి. మీరు లంచాలకు పాల్పడి విచ్చలవిడిగా కళ్ళు దుకాణాలకు అనుమతులు ఎలా ఇస్తారు. ఈ కల్లులో మత్తు పదార్థాలు కలుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. గతంలో నాగరాజు అనే వ్యక్తి కళ్ళు దుకాణం వద్ద కళ్ళు తాగి అక్కడికి అక్కడే చనిపోతే అతని జీప్ లో డెడ్ బాడీని తీసుకొచ్చి ఇంటికాడ పారేసి పోవడం జరిగింది. అప్పుడు సిపిఐ పార్టీగా అతని కుటుంబం తరపున తరపున పోరాడి న్యాయం జరిగేటట్టుగా చూడడం జరిగినది. ఎక్స్చేంజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారు తప్ప ఏనాడన్న గాని కళ్ళు దుకాణాల వద్ద వచ్చి కళ్ళు లో ఏమేమి కల్తీ చేసి కలుపుతున్నారో చూఇస్తూనారా? తాడిపత్రి ప్రాంతంలో అనేక చోట్ల బెల్టు షాపులు కూడా నడుపుతున్నారు. ఇవన్నీ ఎక్స్చేంజ్ అధికారులకు కనపడవా? కావున ప్రజా ప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు, ఎక్స్చేంజ్ అధికారులు, కల్తీ కళ్ళు దుకాణాల అనుమతులు రద్దుచేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని చెప్పి భారత కమ్యూనిస్టు సి పి ఐ పార్టీగా సంబంధిత అధికారులను హెచ్చరిస్తున్నాం. లేదంటే మహిళలతో కలిసి కళ్ళు దుకాణాల ను ధ్వంసం చేయాల్సివస్తుంది.పాల్గొన్నవారు- ఎ,ఐ,టి,సి,యు.జిల్లా ఉప అధ్యక్షులు, శ్రీనివాసులు, ఎ,ఐ,టి,సి,యు అధ్యక్ష కార్యదుులు, రమణ, ఉమాగౌడ్, సహాయ కార్యదర్శి శ్రీనా, రావి,రామకృష్ణ తదితరులు



# రజకుల వాన భోజనాల కార్యక్రమంలో పాల్గొన్న

## గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,

తెలుగువెలుగు ఖమ్మం డిసెంబర్ 1

రజకుల కార్తీక మాస వనసమారాధన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,..ఖమ్మం నగరంలోని గోళ్లగూడెం రోడ్ నందు చెరుకూరి మామిడి తోట నందు రజకుల కార్తీక మాస వనసమారాధన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.ఈసందర్భంగా రాయల నాగేశ్వరరావు,పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తమకు ఉన్న దాంట్లో పది మందికి సహాయ పడే గుణం అలవర్చుకోవాలన్నారు..రజక సంఘం తరుపున అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్న వారిని అభినందించారు..ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు..



# వేలేరు మండలంలోని షోడాషపల్లి గ్రామానికి చెందిన మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన

## వేలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

ఈ రోజు వేలేరు మండలంలోని షోడాషపల్లి గ్రామానికి చెందిన "చిలుక దశరథం" గారి తల్లిచిలుక పెద్దమ్మ" గారు మరణించగా వేలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ గారు విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి నివాళ్లు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని భరోసాను ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో షోడాషపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల స్వాములు యూత్ అధ్యక్షులు మ్యాక మహేష్ సంజీవరెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అభ్యర్థి గంగుల రణధీర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి జెట్టి అరవింద్,కనుకం సాంబరాజు కులసంఘ పెద్దలు,ఈ పరామర్శలో పాల్గొన్నారు





# ప్రపంచంలోని 25 అత్యంత శక్తివంతమైన దేశాల జాబితా విడుదలైంది,

## భారతదేశం 3వ స్థానంలో నిలిచింది, అమెరికా మరియు రష్యాలు మనకంటే ముందున్నాయి.

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

ఇది మోదీ యుగం రెండవ విజయం జి,ఎస్,టి యొక్క నెలవారీ పన్ను వసూళ్లు 1.4-1.5 లక్షల కోట్లు దాటింది, ఇది టీ అమ్మేవారి ఆర్థికాంశంమూడవ విజయం కొత్త సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటులో అమెరికా, జపాన్‌లను వెనక్కి నెట్టి భారత్ రెండో స్థానానికి చేరుకుందినాల్గవ విజయం2017-18లో సౌర శక్తి ఉత్పత్తి రెండింతలు పెరిగింది, చైనా మరియు అమెరికా కూడా ఆశ్చర్యపోయాయిఐదవ విజయంఆకాశాన్ని తాకుతున్న భారతదేశ జిడిపిని చూస్తే, భారతదేశ జిడిపి 8.2%, చైనాది 6.7% మరియు అమెరికాది 4.2%, మనం ఇంకా చెబుతాము, భారతీయ మోదీ విదేశాలకు ఎందుకు వెళ్తాడు ఆరవ విజయంప్రపంచంలో నీరు, భూమి, ఆకాశం అనే మూడు ప్రాంతాల నుంచి సూపర్‌సోనిక్ క్షిపణులను ప్రయోగించిన మొదటి దేశంగా భారత్ అవతరించింది. ఇది మోడీ యుగం. మీకు గర్వంగా అనిపిస్తే, జై హింద్ అని రాయడం మర్చిపోకండి.ఏడవ విజయం70 ఏళ్లలో పాకిస్థాన్ ఎప్పుడూ పేదరికాన్ని చూడలేదు, కానీ మోడీ జీ వచ్చిన వెంటనే, పాకిస్తాన్ పేదరికంగా మారింది, వాస్తవానికి, పాకిస్తాన్ ఆదాయ వనరు నకిలీ భారతీయ కరెన్సీ నోట్ల వ్యాపారం, దీనిని మోడీ జీ ముగించారు,ఎనిమిదో విజయంఇది కూడా చదవండి, నాకు ఒక విషయం అర్థం కాలేదు,, 2014లో కాంగ్రెస్ రక్షణ మంత్రి ఎ.కె. దేశం పేదదని, మనం చిన్న జెట్‌ని కూడా కొనలేమని, రాఫెల్ గురించి మరచిపోలేమని, కానీ మోదీ జీ ఇరాన్ రుణం తీర్చారని, రాఫెల్ డీల్ కూడా చేశారని, ఎస్-400 కూడా కొంటున్నారని ఆంటోనీ చెప్పారు! కాంగ్రెస్ హయాంలో దేశ ధనం ఎక్కడికి పోయిందితొమ్మిదవ విజయంఆర్మీకి బుల్లెట్ ప్రూఫ్ స్కార్పియో రక్షణ కవచం లభించింది,, జమ్మూ కాశ్మీర్‌లో ఆర్మీకి 2500 బుల్లెట్ ప్రూఫ్ స్కార్పియోలు లభించాయి పదో విజయంఈ 4 సంవత్సరాలలో భారతదేశం చేసిన అభివృద్ధి ఏమిటో ఇప్పుడు నేను మీకు చెప్తాను, ఫ్రాన్స్‌ను వెనుకకు నెట్టి ఆర్థిక వ్యవస్థలో 6వ స్థానంలో



నిలిచిందిపదకొండవ విజయంఆటో మార్కెట్‌లో జర్మనీని వదిలి 4వ స్థానంలో నిలిచిందిపన్నెండవ విజయంరష్యాను వదిలి విద్యుత్ ఉత్పత్తిలో 3వ స్థానంలో నిలిచిందిపదమూడవ విజయంవస్త్ర ఉత్పత్తిలో ఇటలీని వదిలి 2వ స్థానంలో నిలిచిందిపద్నాలుగో విజయంమొబైల్ ఉత్పత్తిలో వియత్నాంను వదిలి 2వ స్థానంలో నిలిచిందిపదిహేనవ విజయంఉక్కు ఉత్పత్తిలో జపాన్‌ను వెనక్కి నెట్టి 2వ స్థానంలో నిలిచిందిపదహారవ విజయంచక్కెర ఉత్పత్తిలో బ్రెజిల్‌ను వెనక్కి నెట్టి నంబర్ 1 అయిందిపదిహేడవ విజయం,నిద్రలో ఉన్నహిందువులలోజాతీయవాదంమీరు నన్ను మేల్కొలిపారు, మొత్తం ప్రపంచంలోని 125 కోట్ల మంది హిందువులకు ఒక్క దేశం లేదు! నేను ఈ పనిని అత్యంత ముఖ్యమైనదిగా భావిస్తున్నాను.లి'8' నెలల్లో ఉగ్రవాదులను అంతమొందించారు, 230 మంది ఉగ్రవాదులను నరకానికి పంపారు.2 నిమిషాలు వెచ్చించి, దేశ ప్రయోజనాల దృష్ట్యా దీన్ని షేర్ చేయండి, ముఖ్యంగా మోడీజీ ని నమ్మని వారికి. ?

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య.....

## తాళ్లపల్లి తాండకు చెందిన దనావత్ మోతిలాల్

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శివ్వంపేట పోలీసులు..

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి



శివ్వంపేట కుటుంబ అవసరాలకు, వ్యవసాయ పెట్టుబడులకు చేసిన అప్పులు తీర్చలేక, మద్యానికి బానిసై రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని తాళ్లపల్లి తండాలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాళ్లపల్లి తాండకు చెందిన దనావత్ మోతిలాల్ (35) వ్యవసాయం చేసుకుంటా కుటుంబాన్ని పోషించుకునేవాడు. వ్యవసాయ పెట్టుబడులకు చేసిన అప్పులు తీర్చలేక, మద్యానికి బానిసైన మోతిలాల్ జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఉదయం ఇంటినుండి వెళ్ళిపోయి తన స్వంత పొలంలో గడ్డి మందు తాగి కిందపడి కొట్టుకుంటుండగా అది గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటిన నర్సాపూర్ ఆసుపత్రికి తరలించడం జరిగినది. మృతుని భార్య దనావత్ అనిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

# పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి భారీ బైక్ ర్యాలీ :శ్రీధర్ రెడ్డి

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 01)

ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్, ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డికి మద్దతుగా కరీంనగర్ లోని ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి పట్టభద్రుల అధిక సంఖ్యలో బైక్ ర్యాలీగా తరలి వెళ్ళారు. ఈ సంధర్భంగా పట్టభద్రులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిల్చోబోతున్న నరేందర్ రెడ్డికి మద్దతుగా బైక్ ర్యాలీగా కరీంనగర్ కు స్వచ్ఛందంగా వెళు_న్నామన్నారు. ఆయన్ను గెలిపించుకోవడం కోసం చాల మంది పట్టభద్రులు కలిసికట్టుగా ముందుకు వస్తున్నారని తెలిపారు.పట్టభద్రుల మద్దతు చూస్తుంటే ఎమ్మెల్సీగా భారీ మెజారిటీతో ముందుగానే గెలుపు ఖరారు అయినట్లే అన్నారు.కార్యక్రమంలో కొండాల్ రెడ్డి, రవికిరణ్ రెడ్డి, ఉమా శంకర్, పట్టభద్రులు పాల్గొన్నారు.



# మాలల సింహగర్జన కుల తరలి వెళ్లిన మాలలు

నేలకొండపల్లి (డిసెంబర్ 01):తెలుగు వెలుగు ప్రతినిధి

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ నందు ఆదివారం జరిగిన మాలల సింహ గర్జన మహా సభ ను విజయవంతం చేయుటకు నేలకొండపల్లి మండలం లోని చెన్నారం, అనంత నగర్, అప్పల నరసింహపురం, చెరువు మాదారం, నాచేపల్లి, సదాశివ పురం, పైనంపల్లి, అనాసాగరం,బోదుల బండ, మంగ్రాజూపల్లి, రాజేశ్వరపురం,నేలకొండపల్లి పట్టణం నుండి మాల నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా యూనిటీ ఆఫ్ మాల జిల్లా ప్రధాన కార్యదర్శి అవుట మధు మాట్లాడుతూ.. ఈ మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం మా హక్కుల సాధన కోసం జాతిలో ఐక్యతను నింపుట కోసం మాత్రమేనని ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.రాష్ట్రం లో మాలలు తక్కువ గా ఉన్నారని ప్రచారం చేస్తున్న వారికీ ఈ సింహ గర్జన చెంప పెట్టు అని అన్నారు.ఇదే ఐక్యత రానున్న రోజుల్లో కొనసాగుతుందని తెలిపారు. సభకు వెళ్లిన వారిలో యూనిటీ ఆఫ్ మాల జిల్లా ఉపాధ్యక్షులు జంగం లక్ష్మీ నారాయణ, మాలమహానాడు మండల అధ్యక్షులు బట్టపోతుల ప్రకాశం,కూరపాటి ప్రసాద్ ,బండెల ప్రసాద్,నోచిన లక్ష్మయ్య,బైరం సుందర్ రావు,దుంపల సుధాకర్,లెక్చరర్ కందుల వెంకటేశ్వర్లు, నూకతొట్టి వీరబాబు, కోచ్చర్ల యేసు, అగస్టిన్, భీమాల మధు, మద్దెల నరేందర్,బీమాల లక్ష్మణ్, ఉళ్లోజు శ్రీను, కర్లపుడి చందు లు ఉన్నారు.



# పదవిరమణ కార్యక్రమం

సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:-

మూడ్చింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భారత సత్యనారాయణ పదవీ విరమణ వేడుకలోశనివారం నాడు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథస్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా, డాక్టర్రఘునాథస్వామి మాట్లాడుతూ, భారత సత్యనారాయణ ఆరోగ్యశాఖ చేసిన సేవలను కొనియాడారు, ఆయన ఆరోగ్య రంగంలో ప్రజలకు అందించిన నిస్వార్థ సేవలు ప్రశంసనీయమని, ఆయన పనితనం స్ఫూర్తిదాయకమని గుర్తుచేశారు. పదవి విరమణ పత్రాన్ని అందచేసి సన్మానం చేశారు డాక్టర్ రఘునాథస్వామి భారత సత్యనారాయణ పదవీ విరమణ తరువాత కూడా ఆయన ఆరోగ్యానికి, ఆనందకర జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మరింత సేవ చేయడానికి వీలు కల్పించేలా ఆయన అనుభవాలను ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సత్యవతి, మూడ్చింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ దామయంతి, అబ్రహాం, కాశీరాం తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎన్. బాల మల్లేష్ హఠాన్మరణం తీవ్ర విషాదాన్ని కలిగించింది

.( సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

సి పి ఐ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాల మల్లేష్ భౌతిక కాయానికు నివాళులర్పించి సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సి పి ఐ సంగారెడ్డి జిల్లా నాయకులు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎన్. బాలమల్లేష్ హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుం భవన్ రెడ్ గార్డుగా పనిచేసి అంచలంచలుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎదిగినాడు. పార్టీలో ఏఐఎస్ఎఫ్ నాయకుడుగా ఆ తర్వాత పార్టీలో వివిధ పదవుల నుండి జీవితం మొత్తాన్ని పార్టీకే అంకితం చేసిండు బాల మల్లేష్. ఆయన మామ ఏఆర్ దేవరాజ్ పార్టీలో రాష్ట్ర నాయకుడిగా పని చేశాడు. రంగారెడ్డి జిల్లాలో పార్టీకి కొంత సంక్షోభం వచ్చిన కాలంలో జిల్లా పార్టీని నిలబెట్టడానికి తక్కువ వయసులోనే కృషి చేశాడు. పార్టీలో ఏ పని అప్పజెప్పినా వీర సైనికుడిగా పనిని స్వీకరించి పూర్తి చేసేవాడు. ఇటీవలనే సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. హనుమకొండలో జరిగిన రాష్ట్ర నిర్మాణ సమితి సమావేశంలో సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. బి కే ఏం యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బీసీ హక్కుల సాధన సమితికి ప్రధాన కార్యదర్శిగా బాల మల్లేష్ పనిచేస్తున్నాడు. అన్ని వామపక్ష పార్టీలను, మేధావులను, సామాజిక కార్యకర్తలను సమన్వయం చేసే విషయంలో అలుపెరగకుండా అందరి తలలో నాలుకలాగా ఉండేవాడు. మేడ్చల్ జిల్లా, వికారాబాద్ జిల్లాలకు పార్టీ నుండి నిర్మాణ బాధ్యుడిగా కూడా ఉన్నాడు. ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శి పోటు ప్రసాదు అంతిమయాత్రలో ఆరోగ్యం బాగోలేదు అంటూనే పాల్గొన్నాడు. బాల మల్లేష్ మృతికి సిపిఐ రాష్ట్ర సమితికి తీరని లోటు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేస్తున్నాం . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మహబూబ్ ఖాన్ వినోద జిల్లా నాయకులు సాధకలి తదితరులు పాల్గొన్నారుజోహార్లు కామ్రేడ్ ఎన్. బాలమల్లేష్ఎండి మహబూబ్ ఖాన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంగారెడ్డి



# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి:

## ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి, డిసెంబర్ : 01**



కొమురంభీమ్ ఆసిఫాబాద్: భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజున కొమురంభీమ్ జిల్లాలోని తిర్యాణి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ) సమావేశం మండల కేంద్రంలోని కొమురంభీమ్ కమ్యూనిటీ హాల్లో మండల అధ్యక్షుడు కిన్నక జంగు పటేల్ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, అలాగే సంక్షేమ బోర్డు, సలహా బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు, ప్రస్తుతం భవన నిర్మాణంలో ప్రభుత్వం కడుతున్న ఒక శాతం సెస్సును 2 శాతంకు పెంచాలని డిమాండ్ చేశారు. 60 ఏళ్ళు వయస్సు పైబడిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ. 6 వేల పెన్షన్ ఇవ్వాలని, కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులకు రాష్ట్ర స్థాయి సలహా బోర్డులో సభ్యులుగా నియమించాలని, గతంలో పెండింగ్లో ఉన్న పెన్షన్లను, ఇతర బెనిఫిట్ బకాయిలను వెంటనే ఇవ్వాలని, పాండిచ్చేరి ప్రభుత్వం ఇస్తున్న తరహాలోనే తెలంగాణ ప్రభుత్వం దసరా కానుకగా రూ.3 వేలు ప్రతి భవన నిర్మాణ కార్మికునికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల అడ్డాల వద్ద అన్ని మౌలిక వసతులు ప్రధానంగా షెల్టర్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని, ప్రమాదంలో మరణించిన భవన నిర్మాణ కార్మిక కుటుంబానికి రూ.10 లక్షలు, సహజ మరణం పొందితే రూ. 5 లక్షలు, పెండ్లి కానుక ఒక లక్షకు పెంచాలని, పిల్లల చదువుకు స్కాలర్షిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తంబు ఇంప్రెషన్ తొలగించి పాత పద్ధతిలో భవన నిర్మాణకార్మికులకు కార్డులు ఇవ్వాలని విన్నవించారు. అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని, నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో నిర్మాణ కార్మికులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. శ్రమను నమ్ముకొని నిరంతరం ఆకాశాన్నంటే భవనాలు నిర్మిస్తున్నప్పటికీ నిర్మాణ కార్మికుల బ్రతుకుల్లో మాత్రం ఎంతమాత్రం మార్పు లేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బిల్డింగ్ %ంరూ% అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా ప్రధాన కార్యదర్శి సింగం మొగిలి, మండల అధ్యక్షుడు కినక జంగు, మండలం కార్యదర్శి దేవేందర్, సీనియర్ నాయకులు వేంకటేశం చారి, సత్తయ్య, కార్మికులు హరీష్, శంకర్, తిరుపతి తోపాటు తదితరులు పాల్గొన్నారు

# కొండగట్టు అంజన్నను వేములవాడ రాజన్నను దర్శించుకున్న సినీ హీరో శ్రీకాంత్

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 01)**

ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని,ఆదివారం ఉదయం ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్, దర్శకులు చంద్రకాంత్,నిర్మాత విజయ్, లు కొండగట్టు అంజన్నను దర్శించుకు న్నారు. ఆదివారం ఉదయం ఆలయా నికి చేరుకున్న శ్రీకాంత్కు అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి శ్రీకాంత్ ప్రత్యేకపూజలు చేశారు.పూజానంతరం వేదపం డితులు నటుడికి ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు వేములవాడ రాజన్నను శ్రీకాంత్ వేకువ జామునే దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకాంత్ కొండగట్టు రావాడంతో అతడిని చూడడానికి భక్తులు ఎగబడ్డారు.



# ఏపీలో టీచర్ల బదిలీల రోడ్ మ్యాప్ ఇదే

**( తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

ఏపీలో ప్రభుత్వ టీచర్ల ప్రమోషన్లు, బదిలీలకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను విద్యాశాఖ విడుదల చేసింది. ఈ నెల 25, జనవరి 25, ఫిబ్రవరి 10 తేదీల్లో ఉపాధ్యాయుల ప్రొఫైల్ అప్డేషన్ చేస్తారు.ఫిబ్రవరి15, మార్చి 1,15 తేదీల్లో సీనియారిటీ జాబితా ప్రదర్శిస్తారు.ఏప్రిల్ 10-15 వరకు హెడ్ మాస్టర్లు,21-25 వరకు సీనియర్ అసిస్టెంట్లు , మే 1-10 వరకు సెకండరీ గ్రేడ్ టీచర్ల బదిలీలు పూర్తిచేస్తారు. అలాగే ఏప్రిల్ 16-20 వరకు హెడ్ మాస్టర్లు, మే 26-30 వరకు సీనియర్ అసిస్టెంట్ల ప్రమోషన్లు చేపడతారు.



# గుర్తు తెలియని మహిళా శవం


**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

హత్నూర పోలీస్ వారు తెలియజేయునది ఏమనగా తేది 30/11/2024 అర్ధరాత్రి సమయంలో నస్తీపూర్ గ్రామ శివారులో గుర్తు తెలియని మహిళా శవం తగలబెట్టబడి ఉన్నది, శవం యొక్క వయస్సు సుమారు 25-35 సంవత్సరాల వయస్సు ఉండవచ్చు, శవం పై ఆకు పచ్చ చీర కాలిన ముక్క, రెండు కాళ్లకు వెండి కడియాలు, చేతికి గాజులు కలవు, చెవులకు మాటీలు కలవు ఇట్టి శవం యొక్క ఆచూకీ తెలిసిన యెడల హత్నూర పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగలరు..

# తిరుమలలో భక్తులకు రూమ్ దొరకాలంటే..

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

ఏపీలో తిరుమలకు వెళ్తే గదులు దొరక్క చాలా మంది ఇబ్బంది పడతారు. తిరుమల కొండపై ఉన్న 7,500 గదుల్లో 50% ఆన్లైన్లో ఉంటాయి. మిగతా 50% రూమ్ లను తిరుమలలోని %జ=ా% ఆఫీసుకు వెళ్లి బుక్ చేసుకోవచ్చు. ఉ.5 గంటల నుంచి దర్శన టికెట్లు,ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ తదితర వివరాలు ఇస్తే 1-4 గంటల్లో గది కేటాయిస్తారు. రూ.50, రూ.100,రూ.1000 గదులు ఉంటాయి. మ.12 గంటల తర్వాత వెళ్తే రూంలు దొరికే అవకాశం చాలా తక్కువ.




# తల్లి, కుమారుడు.. క్లాస్మేట్స్!

## తరగతి గదిలో రోషన్, అతడి తల్లి స్వర్ణలత (వృత్తాల్లో)

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఈ చిత్రంలో కనిపిస్తున్న తల్లి, కుమారుడు క్లాస్మేట్స్. ఉజ్వల భవిష్యత్తు కోసం కుమారుడిని డిప్లొమా కోర్సులో చేర్పిన తల్లి తానూ ఎందుకు నేర్చుకోకూడదని ఆలోచించారు..


ఇంకేముంది.. ప్రవేశం తీసుకుని తనయుడితో కలిసి తరగతులకు హాజరవుతున్నారు. స్ఫూర్తిదాయకమైన ఈ ఉదంతానికి పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం గుండారం గ్రామం వేదికైంది. 38 ఏళ్ల జక్కుల స్వర్ణలతకు ఇంటర్మీడియెట్ చదివే సమయంలో పెళ్లయింది. కూలి పని చేసే భర్త లక్ష్మణ్ ప్రోత్సాహంతో ఆమె దూరవిద్యలో డిగ్రీ, పీజీ చదివారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు రోషన్ను ఐటీఐలో ఏడాది కాలపరిమితి కలిగిన కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సులో చేర్చాలని నిర్ణయించారు. ఈ కోర్సు అభ్యసించేందుకు వయోపరిమితి 45 సంవత్సరాల వరకు ఉండటంతో సెప్టెంబరులో నిర్వహించిన స్పాట్ అడ్మిషన్లో కుమారుడితో కలిసి ఆమె సైతం ఐటీఐలో చేరారు. ఇద్దరూ కలిసి రోజూ 15 కి.మీ. దూరంలోని పెద్దపల్లి ఐటీఐలో తరగతులకు హాజరవుతున్నారు. తాను నేర్చుకోవడంతో పాటు కుమారుడిని ప్రోత్సహించేందుకు ఈ కోర్సులో చేరినట్లు స్వర్ణలత తెలిపారు.



# మండల కేంద్రం గుమ్మడిదలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రం ఉచిత ప్రదర్శన

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

ముఖ్య అతిథిగా:-రాష్ట్ర యువత అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు రేపు ఉదయం 10:30 నిమిషాలకు విచ్చేస్తున్నారు.తెలంగాణ ఉద్యమమే శ్వాసగా ప్రత్యేక రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారుడు మొట్టమొదటి తెలంగాణ ముఖ్యమంత్రి.. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించిన మహానీయుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సంక్షేమ పాలన ఉద్యమ పోరాటం.. స్ఫూర్తిగా ఇటీవలే విడుదలైన కెసిఆర్ చిత్రాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గుమ్మడిదల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్లో రేపు అనగా డిసెంబర్ 2వ తారీకు సోమవారం నుండి.. బుధవారం 4వ తారీకు వరకు ఉచిత ప్రదర్శన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువత అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుగారు ముఖ్యఅతిథిగా చేస్తున్నారు..కావున పార్టీ నాయకులు కార్యకర్తలు.. ప్రజలు కెసిఆర్ అభిమానులు ఈ చిత్రాన్ని వీక్షించవలసిందిగా కోరుతున్నాము.




# హైదరాబాద్ జైలు నుంచి దర్జాగా విడుదలైన ఖైదీ..

## అసలు విషయం తెలిసి షాకైన పోలీసులు

**హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

హైదరాబాద్ లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. నకిలీ పత్రాలు సృష్టించి ఓ ఖైదీ జైలు నుంచి దర్జాగా విడుదల అయ్యారు. వివరాల్లోకి వెళితే.. భూ కబ్జా, మోసం కేసుల్లో హైదరాబాద్ పాతబస్తీకి చెందిన సుజాద్ అలీఖాన్ ను నవంబర్ 2వ తేదీన రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరు పరిచి చంచల్గూడ జైలు కు తరలించారు. నకిలీ బెయిల్తో ఈనెల 26వ తేదీన జైలు నుంచి బయటకు వచ్చారు. అతనికి అండర్ ట్రయలర్ ఖైదీ సహకారం అందించారు.అయితే, సుజాద్ అలీఖాన్ బెయిల్కు సంబంధించిన పత్రాలు ఆన్లైన్లో రాకపోవడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. ఆరా తీయగా.. నకిలీ బెయిల్ పత్రాలు సృష్టించినట్లు గుర్తించారు. పాత బెయిల్ పత్రాలను ఫోర్జరీ చేసినట్లు నిర్ధారించారు. ప్రస్తుతం అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. కాగా, ఇప్పటికే సంతోష్ నగర్ హెచ్ఐజీ కాలనీకి చెందిన మీర్ సుజాద్ అలీఖాన్పై చీటింగ్ కేసులు ఉన్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న

## డి సి వి డైరెక్టర్ మల్లి బాబు

**తెలుగు వెలుగుఖమ్మం డిసెంబర్ 1**

అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం స్థానిక రామాలయం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఇరుముడి కార్యక్రమం సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత 40 రోజుల నుండి ఎంతో నిష్టతో, కఠినమైన నియమాలతో దీక్ష చేపట్టి ఇరుముడి కట్టుకున్న బానోత్ వీరన్న గురుస్వామి, జక్కంపూడి ఉపేందర్ గురు స్వామి బాదావత్ నాగరాజ్ స్వామి, భూక్య రవి స్వామి మరియు దాదాపు 40 మంది అయ్యప్ప స్వాముల శబరి యాత్ర ప్రశాంతంగా జరగాలని, కోరుకుంటున్నట్లుగా తెలిపారు. తమిళనాడులో కురుస్తున్న భారీ వర్షాలను జాగ్రత్తగా గమనించి, అందరూ ఎట్టి పరిస్థితులలో కూడా అందరూఒకే చోట ఉండేటట్లుగా కలిసికట్టుగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జున రావు, గుంటుపల్లి వెంకట్రావు, శీలం పుల్లయ్య భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, దిండిగల శబరి నాథ్, అల్లిక బక్కయ్య గుగులోత్ కిషన్, మొగిలి ముత్తిలింగం, తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన రాష్ట్ర హిజ్రా నాయకురాలు హాసిని హత్య కేసును చేదించిన

## నెల్లూరు జిల్లా పోలీసులు,

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )


నెల్లూరు జిల్లా విడవలూరు మండలం టపాతోపు రైల్వే అండర్ పాస్ వద్ద హిజ్రా హాసినినీ రెండు కార్లలో వెంబడించిన దుండగులు పదునైన ఆయుధాలు,కత్తులు గొడ్డలితో అత్యంత పాసవికంగా హత్య హత్య చేశారు, హత్య అనంతరం కేసు నమోదు చేసుకున్న పోలీసులు హత్యకు గల కారణాలపై లోతుగా దర్యాప్తు చేసి హత్యతో సంబంధం ఉన్న అనేకమంది నేరస్తులను అదుపులోకి తీసుకొని మరి కాసేపట్లోనే మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు,ఈ మీడియా సమావేశంలో అసలు హత్యకు ఎలా ప్లాన్ చేశారు ఎప్పటినుండి హాసినిని ఫాలో అయ్యారు ఏ ఉద్దేశంతో హత్య చేశారు, ఎంతమంది ఈ హత్యతో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం కలిగి ఉన్నారు అనే పూర్తి అంశాలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ స్వయంగా వెల్లడించనున్నారు,ఈ హత్య కేసులో ప్రధానంగా ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా నెల్లూరు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు వ్యవహరించారు..



# రాగాల 48 గంటల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

బంగాళాఖాతంలో కొనసాగుతున్న తుఫాన్ ప్రస్తుతం తమిళనాడులోని పుదుచ్చేరి తీర ప్రాంతాన్ని తాకింది ఈ తుఫాన్ తమిళనాడు తీరం వెంట కొనసాగుతూ ఇవాళ సాయంత్రం 4 గంటల నుంచి 6గంటల మధ్య తీరం దాటుతుంది తీరం దాటే సమయంలో గంటకు 130 నుంచి 150కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి తమిళనాడు వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి ఇవి మరో 48 గంటలపాటు కొనసాగబోతున్నాయి.ఇ తుఫాన్ ప్రభావం ఆంధ్రప్రదేశ్లో నెల్లూరు చిత్తూరు జిల్లాల మీదగా అధికంగా ఉండి రాగల 48 గంటల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయిఉమ్మడి కడప జిల్లా జిల్లా వ్యాప్తంగా మేఘావృతమై ఉంటూ మోస్తారు నుంచి సాధారణ వర్షపాతం ఒకటి రెండు చోట్ల భారీ వర్షం కురుస్తుందిఉమ్మడి అనంతపూర్ కర్నూలు జిల్లారాగల 48 గంటల్లో ఈ జిల్లాల వ్యాప్తంగా మేఘావృతమై ఉంటూ తేలికపాటి చిరుజల్లు కురుస్తాయి మోస్తారు నుంచి భారీ వర్షాలకు అవకాశం లేదు రాయలసీమ జిల్లాలోని ఈనెల 6 తేదీ నుంచి మామూలు వాతావరణం ఉండబోతుంది




# ఇంటికి దీపం ఇల్లాలు అన్నారు పెద్దలు...

తెలుగు వెలుగు ప్రతినిధి సంగారెడ్డి జిల్లా ప్రతినిధి

అందుకేనేమో వారి కోసమే అన్నట్లుగా ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో నెల రోజులపాటు స్త్రీలు సూర్యోదయం లోపే వారి ఇంటి వద్ద దీపోత్సవం నిర్వహిస్తారు. ఒకరికి ఒకరు పసుపు కుంకుమలను ఇచ్చుకుంటూ అందరి జీవితాలు బాగుండాలని ఆ జగన్మాతను ఆ పరమశివుడిని వేడుకుంటారు. ఇందులో భాగంగా కార్తీక మాసం చివరి రోజైనా ఆదివారం నాడు అమావాస్య సందర్భంగా సదాశివపేటలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి బసవరాజు స్వామి ఆధ్వర్యంలో పదవ తరగతి పూర్వ విద్యార్థుల మిత్రబృందం చేత భక్త వత్సలుడు విభూతిదారుడైన ఆ బ్రమరాంబ మల్లికార్జున స్వామికి విశేషంగా అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం మిత్ర బృందం దంపతులు మరియు భక్తులు అంతా కలిసి కార్తిక దీపోత్సవం విశేషంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గంట శివయ్య పృథ్వీరాజ్ శంకర్ వీరేశం రవి సంగమేశ్వర్ శ్రీశైలం కృష్ణ కొనాపురం చంద్రశేఖర్ శ్రీనివాస్ రెడ్డి, కంది కృష్ణ గందిగరాజు శంకరప్ప సదాశివపేట చౌకి మటమ్ వీరసైవ సమాజం అధ్యక్షుడు చీలమల్లన్న, శ్రీశైలం సార్, కౌన్సిలర్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.






# ఇక నుండి ప్రభుత్వ బడుల్లో ప్రోగ్రెస్ కార్డులు ఉండవ్..

## కూటమి సర్కార్ మరో కీలక నిర్ణయం!

తెలుగు వెలుగు ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కూళ్లలో కూటమి సర్కార్ సరికొత్త సంస్కరణలకు నడుం బిగిస్తుంది.విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులకు బదులు హోలిస్టిక్ కార్డులు (సమగ్ర ప్రగతి పత్రాలు) ఇవ్వాలని తాజాగా పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది.గతంలో ప్రతి తరగతికి ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చేవారు. వీటిల్లో విద్యార్థుల హాజరు, పరీక్షల్లో వారు సాధించిన మార్కులను పొందుపరిచే వారు. కానీ వీటి స్థానంలో కొన్ని మార్పులు చేసి హోలిస్టిక్ కార్డులను రూపొందించారు.వీటిని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇవ్వనున్నారు.హోలిస్టిక్ కార్డులు లోపల పేజీలో క్యూఆర్ కోడ్‌ను పొందుపరిచారు. ఫోన్ ద్వారా దీన్ని స్కాన్ చేసి.. విద్యార్థి అభ్యసన సవాళ్లను గుర్తించడానికి వీలుగా ఇది ఉపయోగపడుతుంది. అలాగే విద్యార్థి అభిరుచులు, ఆసక్తులు, విద్యాపరమైన సామర్థ్యాలు, సవాళ్లను ప్రతి 6 నెలలకోసారి ఇందులో నమోదు చేస్తారు. విద్యార్థి బ్లడ్ గ్రూప్, ఎత్తు, బరువు, బీఎంఐ వంటి తదితర అంశాలు కూడా నమోదు చేయాల్సి ఉంటుంది. హోలిస్టిక్ కార్డుల ద్వారా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిని ఎప్పటికప్పుడు అంచనా వేయవచ్చని విద్యాధికారులు చెబుతున్నారు.




# ఈ-క్రాప్లో వివరాలు కనిపించేలా సాంకేతికత'

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

ఏపీలో ఫోన్ నంబరు, ఆధార్ నంబరు ఉపయోగించి ఈ-పంట యాప్లో పంట వివరాలు కనిపించేలా సాంకేతికతను అందుబాటు లోకి తీసుకొస్తామని వ్యవసాయశాఖ అధికారి తెలిపారు.పంట పండించిన వారికి నేరుగా లబ్ధి చేకూర్చాలనే సదుద్దేశంతో ఈ పంటలో నమోదును తప్పనిసరి చేశామని పేర్కొన్నారు. 2024 ఖరీఫ్లో 40 లక్షల మంది రైతులకు చెందిన 96.85 లక్షల ఎకరాల పంట వివరాలను ఈ కేవైసీ ద్వారా నిర్ధారించామని తెలిపారు.



# 1300 సంవత్సరాలుగా నీటిపై తేలియాడుతున్న "బుధా నీలకంఠ నారాయణ" విగ్రహం!

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

నేపాల్‌లోని ఖాట్మండు లోయలో స్వయంభూగా వెలసిన ఈ పవిత్ర శివవిష్ణు మిళిత సయన నారాయణ విగ్రహాన్ని దర్శించి పూజలు చేసిన మాజీ మంత్రి ఆర్.కె.రోజా బుధానీలకంఠ దేవాలయం, నేపాల్‌లోని బుధనీలకంఠలో ఉంది. ఇది మహావిష్ణువుకు అంకితం చేయబడిన హిందువుల పవిత్ర ఆలయం. ఈ దేవాలయం ఖాట్మండు లోయకు ఉత్తరాన ఉన్న శివపురి కొండకు దిగువన ఉంది. మహావిష్ణువు పెద్ద శేషనాగుపై శయనిస్తూ ఉన్న విగ్రహం ఇక్కడ కొలువుదీరి ఉంటుంది. మహావిష్ణువు %ఉ% శివుడు కలిసిన స్వయంభూ లింగమని కూడా అంటారు. శంఖు చక్ర గదతో బాటు చేతిలో విభూది ఉండను కలిగి, చేతులు, తలపై నాగాభరణాలు కలిగిన అద్భుత విగ్రహమిది.బుధనీలకంఠ ఆలయ ప్రధాన విగ్రహం నేపాల్‌లో అతిపెద్ద రాతి శిల్పంగా పరిగణించబడుతుంది.కార్తీక ఏకాదశి పర్వదిన సంధర్భంగా శివవిష్ణువుల కలయిక ఐన ఈ "బుధా నీలకంఠ నారాయణ" స్వామి ఆలయాన్ని సంధర్శించిన మాజీ మంత్రి ఆర్.కె.రోజా గారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.




# ఏపీలో కేజీబీవీల్లో డైట్ ఛార్జీల పెంపు

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

ఏపీ రాష్ట్రంలోని టైప్-3, టైప్ -4 కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో చదివే విద్యార్థినుల కు డైట్ ఛార్జీలు పెంచుతూ సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు.ఒక్కో విద్యార్థికి నెలకు ప్రస్తుతం రూ.1,400 చొప్పున ఇస్తుండగా, రూ.1,600 కు పెంచారు. ఈ నిర్ణయంతో 1.1 లక్షల మంది విద్యార్థినులకు లబ్ధి చేకూరనుంది. కొత్త ఛార్జీలు జనవరినుంచి అమల్లోకి రానున్నాయి.



# ఏపీలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు!

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

ఏపీలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెన్ఫిట్ కార్డ్(ఎల్బీసీ) ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం, వారిని ఆర్థికంగా పైకి తీసుకురావడమే ఈ కార్డుల ప్రధాన లక్ష్యం.ఏఐ ఆధారంగా ఈ కార్డులు పనిచేయనున్నాయి.ఒక కుటుంబ ఆర్థికాభివృద్ధికి ఎలాంటి పథకాలు అవసరమో ఏఐ తనంతట తానే ఉత్తమ ఎంపిక చేస్తుంది.ఈ సమాచారం అంతా యాప్లో చూసుకోవచ్చు.డిసెంబర్ 2న చంద్రబాబు దీనిపై అధికారులతో చర్చించనున్నారు.




# రాంరెడ్డిబావి గ్రామంలో కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి పడిపూజ అశేషంగా తరలివచ్చిన అయ్యప్ప స్వాములు పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న 'కాట దంపతులు'

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

గుమ్మడిదల మండలం రాంరెడ్డిబావి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహిపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, అయ్యప్ప స్వామి నామస్మరణతో రాంరెడ్డిబావి గ్రామం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు.



# ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేస్తాను.

ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసనమండలిలో ప్రభుత్వ టీచర్స్ సమస్యలు ప్రస్తావిస్తాను.

నిరుద్యోగులకు బాసటగా నిలుస్తాను.

ఎమ్మెల్సీగా గెలిపిస్తే నా జీవితాంతం పట్టభద్రులకు సేవ చేస్తాను.

మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్..

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 01)

ఇప్పుడు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న వారు కేవలం వాళ్ళ సంస్థల అభివృద్ధి కోసం పనిచేస్తారని కానీ నేన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వ్యవస్థ బాగుకోసం పని చేస్తానని..ఆదివారం కరీంనగర్ నగరంలో టీఎస్ యు టిఎఫ్ జిల్లా మహాసభలో ముఖ్య అథిదిగా పాల్గొన్న మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్. ప్రభుత్వ ఉపాద్యాయులుగా పనిచేస్తున్న వారందరి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారు ఆదివారం జరిగిన సమావేశంలో అన్నారు..టీఎస్ యు టిఎఫ్ సభ్యులు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు, హై స్కూల్లలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని అలాగే ఉర్దూ, ఇంగ్లీష్ మీడియలకు సంబంధించిన ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉన్నారని మీరందరూ నాకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే మీరు మీ ఉద్యమ జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం పనిచేస్తాను..నేను మీ టీచర్స్ కుటుంబ సభ్యుడినే అని మా కుటుంబంలో కూడ చాలా మంది ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారని అందుకే మీకు ఉన్న సమస్యలు నాకు తెలుసని వారు అన్నారు..ఇప్పుడు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న వారు కేవలం వాళ్ళ సంస్థల అభివృద్ధి కోసం పనిచేస్తారని కానీ నేన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వ్యవస్థ బాగుకోసం పని చేస్తానని సర్దార్ రవీందర్ సింగ్



అన్నారు..అందుకే ఇప్పుడు జరుగుతున్న పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా బరిలో దిగుతున్నాను అని వారు అన్నారు..ఇంతకుముందు ఈ నియోజకవర్గం నుండి గెలిచిన వారు నిరుద్యోగుల పట్టుభద్రుల సమస్యల పట్ల శాసనమండలిలో ఎప్పుడూ కూడ ప్రస్తావన తీసుకు నా ముప్పై సంవత్సరాల రాజకీయ జీవితంలో నాకు మీ సమస్యల పట్ల అవగాహన ఉందని నన్ను గెలిపిస్తే కచ్చితంగా మీకు ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు..ఓట్లు నమోదు కోసం మరొకసారి ఎలక్షన్ కమీషన్ అవకాశం ఇచ్చారని నమోదు చేసుకొని వారు ఈ నెల తొమ్మిది తారీకు వరకు నమోదు చేసుకోవాలని సర్దార్ రవీందర్ సింగ్ కోరారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు మానుకోవాలి

## మాల మహానాడు డిమాండ్..

## మాల మహానాడు సింహ గర్జనకు తరలిన నాయకులు...

( తెలుగు వెలుగు ప్రతి నిధి కరీంనగర్ డిసెంబర్ 01)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను మానుకోవాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాదులో జరిగే మాల మహానాడు సింహ గర్జనకు వందలాదిగా నియోజకవర్గం నుండి తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక విలేకరులతో మాట్లాడారు..ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగానే కాకుండా, దళితుల ఐక్యత కోసం మాల మహానాడు కృషి చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలమంటూ వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఓట్లు వేసి కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇప్పుడు మాలలకు అన్యాయం చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇకనైనా వర్గీకరణ ప్రయత్నాలు విరమించుకోకపోతే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మాలల ఐక్యతతోనే ఎస్సీ వర్గీకరణకు చరమగీతం పాడాలని అన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం అన్యాయం అన్నారు .రాజకీయ దురుద్దేశంతోనే మాల, మాదిగలను విడదీస్తున్నారని మండిపడ్డారు. మాలలంతా ఐక్యతతో ముందుకు సాగకపోతే మనుగడ కష్టంగా మారుతుందన్నారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా వర్గీకరణ పై పునరాలోచించుకోవాలని, తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సొల్లు బాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తొగరు స్వామి, రాష్ట్ర కార్యదర్శి పసుల స్వామి, మాల మహానాడు ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు పాక సతీశ్, భోగం దశరథం, తొగరు బుచ్చయ్య, జూపాక శ్రీనివాస్, కాయిత రాములు, వేముల పుష్పలత, సొల్లు సునీత, తోగరు బిక్షపతి, బత్తుల సమ్మన్న, కోడిగుటి ప్రవీణ్, సిరిమల రాజు, కత్తరమల సదానందం, పోతుల సంజీవ్, ఎడ్ల ఐక్కయ్య, ఎడ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో మహా హొమం

శంకర్పల్లి డిసెంబర్ 1 తెలుగు వెలుగు

శంకర్‌పల్లి మండల పరిధి పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడ గ్రామ శివారులో గల శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో ఆదివారం కార్తీక అమావాస్య సందర్భంగా శివ శక్తి మహా హొమం ఘనంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మ వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ చైర్మన్ మాధవరెడ్డి అన్న దానం ఏర్పాటు చేశారు.



# గత ప్రభుత్వాల తప్పిదాల వలే ఈ ప్రభుత్వం చేయకూడదు. జీవో 317 ను సవరించి బాధితులకు న్యాయం చేయాలి

## టీఎస్ యూటీఎఫ్ డిమాండ్...

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 01

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా మహా సభల, విద్యా సదస్సు స్థానిక వాణి నికేతన్ డిగ్రీ కళాశాలలో ముల్కల కుమార్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్, రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, వెంకట్ హాజరై జీవో 317 లోని నిబంధనలకు అనుగుణంగా ఉన్న భార్యాభర్తలు, ప్రాధాన్యత కేటగిరీలు, పరస్పర బదిలీలు మాత్రమే చేయాలనే ప్రభుత్వం నిర్ణయం సరికాదని, తక్షణమ జీవోలను సవరించి బాధితులకు న్యాయం చేయాలని అన్నారు..గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకూడదని అన్నారు. జీవో 317 లోని అసంబద్ధమైన నిబంధనల కారణంగా పలువురికి నష్టం వాటిల్లింది, వాటిని సవరించి న్యాయం చేయాలని గత మూడేళ్లుగా పోరాడుతున్న సందర్భాల్లో బాధితులకు అందరికీ న్యాయం చేయాలని అన్నారు..కార్పొరేటీకరణ విద్యా వ్యవస్థ వల్ల బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్య అందకుండా పోతుందని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు యూటీఎఫ్ ఎండగడుతుంది అన్నారు..కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ముల్కల కుమార్, ఖాజా ఫహీమొద్దీన్ జావిద్, సీనియర్ నాయకులు భూంరెడ్డి, గడ్డం అశోక్ , రాం రాజ్, ఎం.ఏ.ఖద్రీ, బబితా, బోడ శ్రీనివాస్ , ఫహద్, ఎల్ .శ్రీనివాస్ , భుపెందర్ కౌర్, చొక్కయ్య, వేణు , ఆసిఫ్ అలీ, ప్రశాంత్, ముతాహారుద్దీన్, లక్ష్మి రాజం, జ్ఞానేశ్వర్ దాదాపు వందమంది డీఎస్సీ 2024 ఉపాధ్యాయులకు సన్మానం చేశారు..




# హెలికాప్టర్ల మధ్యలోకి పక్షి.. తప్పిన పెను ప్రమాదం..

## 4 నుంచి ఒడిశాలోని పూరి తీరంలో నేవీ డే ఉత్సవాలు

## సన్నాహక విన్యాసాలు నిర్వహిస్తుండగా మధ్యలోకి పక్షి

## దాని గమనాన్ని జాగ్రత్తగా గమనిస్తూ తప్పించిన పైలెట్లు

తెలుగు వెలుగు ప్రతినిధి


ఒడిశాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన పూరి సముద్ర తీరంలో నిన్న నిర్వహించిన నౌకదళ సన్నాహక విన్యాసాల్లో పెను ప్రమాదం తప్పింది. విన్యాసాలు చేస్తున్న హెలికాప్టర్ల మధ్యలోకి అకస్మాత్తుగా ఓ పక్షి వచ్చేసింది. వెంటనే అప్రమత్తమైన పైలట్లు పక్షి గమనాన్ని జాగ్రత్తగా గమనిస్తూ దానిని తప్పించుకుని వెళ్లడంతో ప్రమాదం తప్పింది. హెలికాప్టర్లు ఒకవేళ దానిని ఢీకొని ఉంటే పెను ప్రమాదమే జరిగేదని చెబుతున్నారు.ఈ ఏడాది భారత నేవీ డే వేడుకలను తొలిసారి పూరిలో నిర్వహిస్తున్నారు. ఒడిశా రాష్ట్రం కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకుంటోంది. ఈ నెల 4న నేవీ డే ఉత్సవాలు ప్రారంభమవుతాయి. దీనికి ముందు దాదాపు 15 రోజుల నుంచి తీరంలో తినుబండారాలు, వాటి వ్యర్థాలు లేకుండా పర్యవేక్షిస్తారు. లేదంటే వాటి కోసం వచ్చే పక్షుల వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. కాగా, 24 యుద్ధ నౌకలు, హెలికాప్టర్లు సహా 40 యుద్ధ విమానాలు విన్యాసాల్లో పాల్గొంటాయి.



# తుఫాన్ ఎఫెక్ట్.. విమానానికి త్రుటిలో తప్పిన ప్రమాదం

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి చెన్నై

ఫెంగల్ తుఫాన్ కారణంగా చెన్నైలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ మధ్యలో చెన్నై ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయ్యేందుకు ట్రై చేసిన ఇండిగో విమానం త్రుటిలో ప్రమాదాన్ని తప్పించుకుంది. గాలుల తీవ్రతకు కుదుపునకు గురవుతున్నట్లు కనిపించిన ఫ్లైట్, ల్యాండింగ్ సాధ్యం కాక గాల్లోకి లేచింది. వెనుక భాగం రన్‌వేకు తాకేలా కనిపించినా లక్కీగా ప్రమాదం కాలేదు. తుఫాన్ దృష్ట్యా రేపటి వరకు చెన్నై ఎయిర్ పోర్టుకు రాకపోకలను అధికారులు నిలిపివేశారు.



# ఢిల్లీలో కాంగ్రెస్‌కు సీట్లిచ్చేందుకు కేజ్రీవాల్ నో

తెలంగాణ తెలుగు వెలుగు న్యూఢిల్లీ

గవర్నమెంట్ కాలేజ్ ఉంది మూడు నెలల్లో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగాపోటీ చేయాలని నిర్ణయించుకుంది. ఇండియా కూటమిలో భాగంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీతో కలిసి పోటీ చేయకూడదని నిర్ణయించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తో కలిసి పోటీ చేశారు కానీ.. ఒక్కటంటే ఒక్క సీటు కూడా గెల్చుకోలేదు. అయితే ఆ తర్వాత కూడా పరిస్థితి అనుకూలంగానే ఉంది. కానీ హర్యానాలో గెలిచి తీరుతామన్న నమ్మకంతో అక్కడ ఆప్ ను కలుపుకోలేదు.హర్యానాలో తమను కలుపుకోని కాంగ్రెస్ ను.. ఢిల్లీలో ఎందుకు కలుపుకోవాలన్న అభిప్రాయానికి కేజ్రీవాల్ వచ్చారు. అందుకే ఢిల్లీలో ఒంటరి పోరేనని స్పష్టం చేశారు. ఢిల్లీలో అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నిర్వీర్యమైపోయింది. అక్కడ ఆ పార్టీకి పునాదులు కదిలిపోయాయి. కనీసం ఖాతా తెరవడం కష్టంగా మారుతోంది. గత గత రెండు ఎన్నికల్లో ఆప్.. అంతకు ముందు రెండు ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్ చేశాయి.ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు చాలా మంది ఇతర పార్టీల్లో చేరిపోయారు. నాయకుల కొరత కూడా ఉంది. ఇప్పుడు ఆప్ తో పొత్తు పెట్టుకుందామని చేసే ప్రయత్నాలు కూడా విఫలం కావడం ఖాయంగా కనిపిస్తోంది. కాంగ్రెస్‌తో పొత్తు వల్ల నష్టమే ఎక్కువ జరుగుతోందని కేజ్రీవాల్ నమ్ముతున్నారు. అందుకే మొహమాటం లేకుండా పొత్తు లేదని ప్రకటించేశారు.



# కొండగట్టు అంజన్న సేవలో సినీ హీరో శ్రీకాంత్

## ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీకాంత్

జగిత్యాల తెలుగు వెలుగు ప్రతినిధి

తెలుగు సినీ ఇండస్ట్రీకి చెందిన. ప్రముఖ హీరో శ్రీకాంత్,నటుడు చంద్రకాంత్, నిర్మాత విజయ్ లు కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు నటులకు వేదోచ్చరణతో స్వాగతం పలికారు.ఆలయ ఈఓ ఎం.రామకృష్ణ రావు శేషవస్త్రం కప్పి వారికి లడ్డు ప్రసాదం అందజేశారు.ఈసందర్భంగా హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ కార్తిక మాస చివరి ఆదివారం నేపథ్యంలో కొండగట్టు అంజన్నను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కార్తీకమాసం నేపథ్యంలో ఈ మాసం మొత్తం ఉపవాసం చేశానని చెప్పారు.కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో ఏ ఈ ఓ అంజయ్య,పర్యవేక్షకులు గుండి హరిహర్నాథ్, సునీల్ ,ఉపాధ్యాయుల చంద్ర శేఖర్,దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ లు ఉన్నారు.




# తెలంగాణలో మళ్లీ వీఆర్వో వ్యవస్థ?

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్

తెలంగాణలో మళ్లీ వీఆర్వో వ్యవస్థను తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. గతంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన వీఆర్వోలకు నేరుగా బాధ్యతలు అప్పగించనున్నారు. మిగతా వారికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించి తీసుకోనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3 వేల మంది వీఆర్వోలు ఉండగా, మరో 8 వేల మందిని రాత పరీక్ష ఆధారంగా నియమిస్తారని సమాచారం. 10,909 రెవెన్యూ గ్రామాలకు వీఆర్వోలను నియమించనున్నట్లు తెలుస్తోంది.



## కార్తీక మాస ముగింపు సందర్భంగా

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

ఆల్ ఇండియా వీరశైవ మహాసభ మహిళా అధ్యక్షురాలు శ్రీ పొగాకు రుద్రమదేవి గారి ఆధ్వర్యంలో మునిపల్లి మండలంలోని పెద్దారెడ్డి పేట తుల్జభవని గుడి లో అభిషేకం దీపాలు వెలిగించారు హోమం చేశారు అనంతరం సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలో వెలిసిన అతి పురాతన శివాలయాన్ని సందర్శించి అభిషేకాలు నిర్వహించి అనంతరం కార్తీక మాస సందర్భంగా దీపాలు వెలిగించారు ఈ కార్యక్రమంలో ఆలిండియా వీరశైవ మహాసభ ఉపాధ్యక్షురాలు గంధం అమరావతి,అన్నపూర్ణ,స్వాతి,అనిత,హైమా,నాగేశ్వరి, శోభక్క రాణి, శ్రీనిత సమాజ పెద్దలు శంకర్ గారు పాల్గొన్నారు



## కళ్యాణదుర్గం లిఖితకు 10 లక్షల రూపాయలు సహాయం ప్రకటించిన సీఎంకళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు చొరవ

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**

కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారు ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చిన్నారి లిఖితకు ఆరోగ్యం వైద్య ఖర్చుల నిమిత్తం 10 లక్షల రూపాయలు ప్రకటించారు.విషయం కొస్తే కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని వెంకటమ్మ థియేటర్ వద్ద నివాసం ఉన్న శ్రవణ్ అనే వ్యక్తి పిండి మిషన్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయన కూతురు లిఖిత కు ఉన్నటుండి డెంగ్యూ జ్వరం వచ్చి ప్రాణానికే ముప్పు వాటిల్లింది.. ఆపరేషన్ కోసం దాదాపు 20 లక్షల అవుతాయని వైద్యులు చెప్పడంతో పేద కుటుంబం ఏమి చేయాలో అర్థం కాకా చిన్నారి ప్రాణాలు కాపాడుకోలేక తల్లడిల్లే సమయంలో సోసియల్ మీడియా ద్వారా దాతలు ముందుకు వచ్చికొంత అమౌంట్ సర్దార్. ఇక శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారు సోసియల్ మీడియా ద్వారా నాయకులు ద్వారా విషయం తెలుసుకుని నిన్న వారితో మాట్లాడి నిన్న జరిగిన ముఖ్యమంత్రి పర్యటనలో అయన సెక్యూరిటీ వద్ద ప్రత్యేక అనుమతి తీసుకుని చిన్నారి తల్లిని చంద్రబాబు వద్దకు తీసుకెళ్లడంతో ఆ తల్లి నా బిడ్డ ప్రాణాలు కాపాడండి సర్ అని సీఎమ్ ను వేడుకొంది.. స్పందించిన సీఎమ్ గారు ఎమ్మెల్యే సురేంద్ర బాబు గారితో మాట్లాడి కలెక్టర్ గారికి సహాయం చేయాలనీ ఆదేశాలు ఇచ్చారు. ఆ తల్లి ఆనందం అవధులు లేకుండా పోయింది. ఇందుకు సహకరించిన శాసన సభ్యులు శ్రీ అమిలినేని సురేంద్ర బాబు గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపింది.




## జాతీయస్థాయి హాకీ పోటీలకు హుజరాబాద్ విద్యార్థినిలు

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 01 )**

జాతీయస్థాయి హాకీ పోటీలకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని మంటో సరి విద్యార్థినిలు ఎంపిక అయ్యారు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో రాష్ట్రస్థాయి అండర్ 14 బాల బాలికల హాకీ పోటీలు 29 30 1 నిర్వహించారు ఫైనల్ మ్యాచ్లో నిజామా జిల్లాపై కరీంనగర్ జిల్లా రెండు గోల్స్ చేసి విజయం సాధించింది ఇందులో మంచి ప్రతిభ కనబరిచిన నిమ్మటూరి మిధున, మాటూరి అవిజ్ఞ, వివేకవర్ధన్ స్కూల్లో చదివే మైటీ ఏంజెల్, సాదుల సహస్ర,ఆల్ ఫోర్స్ పాఠశాలలో 7వ తరగతి చదివే చింతల పరిణిత జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు.ఈనెల 9వ తేదీ నుండి మధ్యప్రదేశ్లోని మంద్ సౌర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలో పాల్గొంటారు. వీరిఎన్నిక పట్ల హుజురాబాద్ శాశ్వత క్లబ్ గౌరవ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్,కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్,హుజరాబాద్ క్లబ్ అధ్యక్షులు కొలిపాకశ్రీనివాస్, క్లబ్ సెక్రటరీఉమయ్య, హాకీ కోచ్ తిరునహరి శ్రీనివాస్, సామాజిక కార్యకర్త వర్ధిని రవీందర్రావు,కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, అరెల్లి రమేష్, పిటి వేముల రవికుమార్,శ్యాం కుమార్, తిరుపతి, యూసుఫ్, సజ్జు,జంగం రాజేష్, సబ్బని విక్రం,విక్రమ్, సన్నీ,వినయ్,పరబ్రహ్మం, రాజ్ కుమార్.తోపాటు తదితరులు అభినందించారు.




## యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు.

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**

శేరిలింగంపల్లి ప్రతినిధి.. మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్,టీం సభ్యులు మియాపూర్ డివిజన్ పరిధిలోని వీడియా కాలనీ నందు వివిధ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ,కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ .బండి రమేష్ ,ఎంబిసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ లు పాల్గొన్నారు. యలమంచి ఉదయ్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రెటరీ గా సేవలందిస్తూ, ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పోయిన వేసవి కాలంలో చలి వేంద్రాలు, మజ్జిగ సెంటర్ లు, విద్యార్థులకు నోట్ బుక్ పుస్తకాలు ఉచితంగా అందిస్తూ నేడు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించటం గొప్ప పరిణామం అని,ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన టీం సభ్యులు వారి సేవలను ఇంకా విస్తృత పరిచి మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు.అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో వివిధ రకములైన సేవా కార్యక్రమాలకి నాకు సహకరించి ప్రోత్సహిస్తున్న శేరిలింగంపల్లి నియోజాక వర్గ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి నియోజక వర్గ ఇన్చార్జి బండి రమేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి మా టీం తరుపున వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా తెలిపారు. సుమారుగా 500 లమంది వివిధ ఆరోగ్య పరీక్షలు ఈ క్యాంపులో చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మువ్వా సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్ రెడ్డి వీరమల్ల వీరేందర్ గౌడ్,బాలింగ్ యాదగిరి గౌడ్,మన్నేపల్లి సాంబశివరావు, పద్మిని ప్రియదర్శిని,నల్లమల రమేష్, దోర్నాల రవికుమార్ గౌడ్,రాంచందర్,బాలకృష్ణ,భరత్








శరత్,కృష్ణ,వంశీ, ప్రవీణ్, చారి,రమేష్, జగదీష్,వినోద్, వినయ్, శ్రీకాంత్, మధు,సాంబశివరావు,సదానంద్,ప్రణీత్, శివ, చరణ్,కిరణ్, నాగసాయి, సాయినిఖిల్, రాజేష్, రామ్, ప్రవీణ్, రాంబాబు, సత్యం, చిరంజీవి, కొల్లిశ్రీనివాస్,నవీన్,బాలమురళి,శేషు,రవీంద్ర,సత్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వ లేక దురుద్దేశం తో

# బిజెపి బారాస విమర్శలు

**పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంతెన వెంకటేష్..**

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 01)**

బా రా స నిరంకుశ పాలన ఇక వద్దని కాంగ్రెస్ ప్రజాపాలన కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఓట్ల రూపాల్లో తమ ఆకాంక్షలను తెలిపి ఏడాది కావస్తోంది,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి ఏడాది లోనే ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడం 6.గ్యారెంటీ లలో 5 గ్యారంటీ లు అమలు చేయడం వల్ల ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరణ రోజు రోజుకు పెరుగుతుంది,రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల అవసరాలు గమనించి వారి ఆకాంక్షలకు అనుగుణంగా మేనిపేస్తో రూపొందించి రాష్ట్రం అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం అయ్యారు అదేవిధంగా ఇచ్చిన ప్రతీ హామీ అమలు కోసం చిత్త శుద్ధితో సేవలు చేస్తున్నారు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంతెన వెంకటేష్ లుఅన్నారు.సమర్ధ వంతంగా పాలన ప్రజా పాలన సిఎం రేవంత్ రెడ్డి,నాయకత్వం ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క,శాసన సభ వ్యవహారాల శాఖ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి శ్రీధర్ బాబు,రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు ఐక్యంగా ఎమ్మెల్యేలు ఎంపీలు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకు రావాలి అని వివిధ స్థాయిలలో నిరంతరము కృషి చేస్తున్నారు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్య దర్శి మంతెన వెంకటేష్ లు అన్నారు.. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం చిత్త శుద్ధితో పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితం గా ఇవ్వడం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది.. లబ్ధి దారులు కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు,రాష్ట్ర వ్యాప్తంగా మహిళలల కు ఉచితం గా తెలంగాణ ఆర్టీసీ బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం వల్ల ఇచ్చిన మాటకు కట్టుబడి తమకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందిఅని, వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు 500 కే గ్యాస్ సిలెండర్ ఇవ్వడం రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ రోగులకు ఆరోగ్య శ్రీ పథకం అమలు ద్వారా 10 లక్షల రూపాయల ఖర్చు చేయడం, ఆరోగ్య శ్రీ పథకం సమర్ధ వంతంగా అమలు చేయడం వల్ల ప్రజలు తమకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్య భద్రత ఇస్తుంది అని,పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకం సంజీవని వంటిదని డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి అనే విశ్వాసం కల్పించారు రాష్ట్రం లో నూతన పరిశ్రమలు పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే క్రమంలో విజయం సాధిస్తూ ప్రజా పాలన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై అన్ని వర్గాల ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు అని అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, రామగుండం నియోజక వర్గ అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తూ రుడా ఏర్పాటు తో పాటు అనేక అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు సాధిస్తూ ప్రజా పాలన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న క్రమంలో ఏడాది లో ఇంత అభివృద్ధి సాధిస్తే వచ్చే నాలుగు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రము అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుంది అని ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం చిత్త శుద్ధితో పని చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఇది మరచి పోవద్దు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంతెన వెంకటేష్, లు పేర్కొన్నారు.






## కార్తీక మాసం ముగింపు సందర్భంగా

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

కోహిర్ మండలంలోని బడంపేట రాచన్న స్వామి దేవస్థానంలో కార్తీక మాస సందర్భంగా సదశివాపేట వీర శైవ లింగాయత్ సమాజం కార్యనిర్వహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాష్ దంపతులు శ్రీ రాచన్న స్వామికి అభిషేకం నిర్వహించి అనంతరం మండపంలో ఉన్న బసవేశ్వరుని వద్ద కార్తిక దీపాలను వెలిగించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శివ రుద్రప్ప గారు, పూజారి జగదీశ్వర్ స్వామి, రఘు స్వామి తదితరులు పాల్గొన్నారు



## ఏపీలో రేపటి నుంచే కొత్త ఫించన్లకు, రేషన్ కార్డులకు, దరఖాస్తులు

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

ఏపీలో కొత్త రేషన్ కార్డులు,పింఛన్ల కు రేపటి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. సంక్రాంతి కానుకగా అర్హులకు జనవరిలో కొత్త కార్డులు మంజూరు చేస్తారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం మార్గదర్శకాలు కూడా జారీ చేసింది. అన్ని జిల్లాల కలెక్టర్లు కార్డులు అందించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించింది. కొత్త కార్డులపై పాలకుల పేరు లేకుండా రాజముద్రతో జారీ చేస్తుంది.దాదాపు 1.50 లక్షల కార్డులు ఇవ్వనుంది



# కరీంనగర్ నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల
# ఆత్మీయ సమ్మేళనం

**పోరాటాల గడ్డపై జన ప్రభంజనం**

**అడుగడుగునా ఆశీర్వాదం**

**వి ఎన్ ఆర్ కు వెల్లువెత్తిన ప్రజాభిమానం**

**బైక్ ర్యాలీకి భారీ స్పందన - వీఎన్ఆర్ శిబిరంలో జోష్**

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 1 )**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం గ్రాండ్ సక్సెస్ అయ్యింది...కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జెనెక్స్ మైదానం నుండి 1500 మోటార్ బైక్ ర్యాలీ కరీంనగర్ పట్టణంలో భారీ ఎత్తున కొనసాగింది..పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి వివిధ జిల్లాల నుండి విద్యావంతులు పట్టభద్రులు మేధావులు డాక్టర్లు న్యాయవాదులు ఉపాధ్యాయులు భారీ ఎత్తున పాల్గొన్నారు... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్మా స్టేట్ ప్రెసిడెంట్ ఎస్ఎస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు ... ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతానని వెల్లడించారు... ఉద్యోగ నిరుద్యోగపట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని వెల్లడించారు..అల్ఫోర్స్ విద్యాసంస్థల యజమానిగా నేను ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేశాను. ఎంతో మంది పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాను. వారి బాధలు విన్నాను. వారి సమస్యలు అర్థం చేసుకున్నాను. వారికి అండగా నిలిచాను. వారి సమస్యల పరిష్కారం కోసం ఒక విద్యా సంస్థల యజమానిగా కృషి చేశానని వెల్లడించారు.. తాను గత 3 నెలల నుండి ఎమ్మెల్సీ సెగ్మెంట్ పరిధిలో ఉన్నా 42 అసెంబ్లీ నియోజక వర్గాలు పర్యటించడం జరిగిందని . ఈ క్రమంలో వేలాదిమంది విద్యావంతులను, నిరుద్యోగ యువతను, వివిధ రంగాలలో పనిచేస్తున్నా ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులను కలవడం జరిగిందని అన్నారు...ఈ సందర్భంగా అనేక సమస్యలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు... విద్యావంతుడైన తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ గా పోటీచేయడానికి మీ ముందుకు వస్తున్నానని ఎందుకంటే గత 34 సం.ఎల నుండి మీ అందరిలో ఒక్కడిగా ఉంటూ మీ అందరి ఆశీర్వాదంతో కరీంనగర్లోని ప్రతి కుటుంబ సభ్యుడిగా నన్ను ఆదరించాలని కోరుతున్నాను. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను అందజేసినట్టుస్పష్టం చేశారు .. చదువుకున్న ప్రతి- ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిజామాబాద్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నెలరోజుల పాటు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పిస్తానని వెల్లడించారు.. పోటీ పరీక్షలకు హాజరయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని పేర్కొన్నారు..యువత ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు...తన సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని అ అన్నారు...తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు..గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని అన్నారు... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై



మండలిలో గలమెత్తుతానని అన్నారు...విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు.. ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా 317 జీవో తో ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని.. వారి స్థానికతను ఆధారంగా తీసుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు,.ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు...ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తానని.. ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులతో పాటు కనీసం ఇంటికొస్తే కనీసం పలకరించే మినిమం బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు... ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ప్రభుత్వం నుండి రావలసిన నిధుల బకాయిలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.... ప్రభుత్వ ఉద్యోగుల యొక్క డిఏల మంజూరికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.. ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ నరేష్, కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, సుక్మా స్టేట్ జనరల్ సెక్రెటరీ రామకృష్ణ, తానిపర్తి తిరుపతిరావు ,చిదుర సురేష్, టీఎన్జీవో ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి , సంగెం లక్ష్మణరావు, అపూర్వ వేణు, వి సతీష్ కుమార్,, కనకం వంశీ , కాశి పెద్ది శ్రీధర్ రాజు, రాజిరెడ్డి, కిషన్ నాయక్ , పెండ్యాల కేశవరెడ్డి, ఎర్రం శెట్టి మునిందర్ ప్రభాకర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, ట్రస్మా జనరల్ సెక్రెటరీ మజీద్, ట్రస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అజీజ్, సర్దార్ శార్దూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కిష్టయ్య జీవిత చరిత్రను పాఠ్యంశాల్లో చేర్పించాలి

**ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు దానవేణి రాములు**

**( తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 01)**



తెలంగాణ మలిదశ ఉద్యమంలో..ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా సాగుతున్న పోరాటంలో అమరుడైన కానిస్టేబుల్ కిష్టయ్య జీవిత చరిత్రను పాఠ్యంశాల్లో చేర్పించాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు దానవేణి రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన ప్రస్తుత కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామంలో ముదిరాజ్ కులంలో జన్మించిన కిష్టయ్య..2009లో కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్షతో..తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న తరుణంలో..ముక్కోటి తెలంగాణ ప్రజలు ఏకమై ఆంధ్ర వలసవాదుల కుట్రలను తిప్పి కొడుతున్నప్పటికీ స్పందించని పాలకుల నిర్లక్ష్య వైఖరితో మనస్థాపానికి గురైన కిష్టయ్య వృత్తిరీత్యా తాను ఒక పోలీస్ అయినప్పటికీ, తన చావుతోనైనా పాలకుల కళ్ళు తెరిపించాలని, డిసెంబర్ 1, 2009న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా తన జీవితాన్ని అర్పించి..తన ఆత్మ బలిదానంతో ఉద్యమానికి ఒక కొత్త దశ దిశను చూపించిన తెలంగాణ అమరవీరుడయిన కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతి రోజున తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ స్మరించుకొని ఆయనకు ఘనంగా నివాళులర్పించాలని, తెలంగాణ భూమి పుత్రులుగా ఇది మన అందరి బాధ్యత అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడిలో ఎటిఎం చోరికి ప్రయత్నించిన దుండగులు

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 01**



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్బీఐ ఎటిఎం లో చోరికి దుండగులు ప్రయత్నించగా విఫలం అయ్యింది. శనివారం అర్ధరాత్రి ఎటిఎం మెషిన్ ను గుర్తు తెలియని దుండగులు ఇనుప రాడ్ తో పగలగొట్టాడు. వెంటనే ఎటిఎంలోని అలారం ఆక్టివేట్ అయ్యింది. అలారం మోగిన వెంటనే దుండగులు అక్కడి నుండి పారిపోయారు. వెంటనే పోలీసులు ఎటిఎం దగ్గర చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి వుంది అని పోలీసులు తెలిపారు.

## 2 కే రన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 01**

ఆసిఫాబాద్: కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంలో 2 కె రన్ ర్యాలీని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే జెండా ఊపి ప్రారంభించారు. ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ నుండి జన్కపూర్ వరకు 2 కే రన్ ను నిర్వహించిన్నట్లు ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ రమాదేవితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## పులి సంచారిస్తున్న ప్రాంతాల్లో మూడు రోజులు బయటికి వెళ్ళద్దు అంటూ డప్పు చాటింపు

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 01**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం, పెంచికాలపేట మండలం, చింతలమనేపల్లి మండలలో పెద్దపులి వరుసగా దాడులు చేస్తూ రైతుల ప్రాణాలు తీస్తూ భయాందోళన కల్పిస్తూన నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు సమీపంలోని అడవులోకి గ్రామస్థులు, రైతులు వెళ్ళవద్దు అని హెచ్చరికలు జరిచేస్తున్నారు. అడవులు సమీపంలో గల మండలాల్లో, గ్రామాల్లో డప్పు చాటింపు చేయించారు. అధికారులు మాట్లాడుతూ, గ్రామాలలోని ప్రజలు మూడు రోజులు ఇండ్ల నుండి బయటికి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాత్రి సమయంలో వెలుతురుగా ఉండేటట్లు విద్యుత్ దీపాలు వెలిగించాలి అని సూచించారు. ఇప్పటికే పులి దాడిలో ఒక్కరు మరణించగా, ఇంకొక్కరు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో అటవీశాఖ అధికారులు వివిధ గ్రామాలలో డప్పు చాటింపు చేయించారు. పత్తి ఏరెందుకు, వ్యవసాయం పనులకు వెళ్ళేటప్పుడు గ్రూపుల వారీగా వెళ్ళాలి అని తెలిపారు.



## అమావాస్య పర్వదిన సందర్భంగా బగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**భక్తులతో కిటకిటలాడిన బగలాముఖీ శక్తిపీఠం..**

**అమ్మవారి భక్తులకు ఎా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారు**

**స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప కుటుంబసభ్యులు..**

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో కార్తీక ఆదివారం అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. కార్తీకమాసం చివరి ఆదివారం సందర్భంగా ఉమ్మడి తెలుగురాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది. అమ్మవారి ప్రత్యేక పూజలలో బగలాముఖీ శక్తిపీఠం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప దంపతులు, తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త - స్వాతి దంపతులు, మూల విరాట్ విగ్రహాదాతలు రమా - తిరుపతి రెడ్డి దంపతులు, గుమ్మడిదల చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, శక్తిపీఠం అడ్మినిస్ట్రేటర్ సూర్యం కుమార్ గౌడ్, అధిక సంఖ్యలో అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఏఏఏ అమ్మవారి పబ్బ రమేష్ కుటుంబసభ్యులు అన్నదానం.. ఏఏఏ అమావాస్య పర్వదినం సందర్భంగా ఆదివారం అమ్మవారి దర్శనభాగ్యం కోసం విచ్చేసిన భక్తులందరికి స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప, పబ్బ మహేష్ గుప్త - స్వాతి దంపతులు తమ స్వంత డబ్బులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.





## ఎల్.బి.నగర్ రన్నర్స్ వార్షికోత్సవ రన్ హాఫ్ మారథాన్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**( తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 01)**

హైదరాబాద్ రన్నర్స్ అధ్యక్షులు రాజేష్ వేచా ఆధ్వర్యంలో డిసెంబర్ 29న ఏస్ బిల్డర్స్ ఈస్ట్ హైదరాబాద్ హాఫ్ మారథాన్ ఎల్.బి.నగర్ రన్నర్స్ వార్షికోత్సవ రన్... యునిసెంట్ స్కూల్,వనస్థలి హిల్స్, నాగోల్ లో ఏస్ బిల్డర్స్ మరియు హైదరాబాద్ రన్నర్స్ అధ్యక్షులు రాజేష్ వేచా ఆధ్వర్యంలో డిసెంబర్ 29న ఎల్.బి.నగర్ రన్నర్స్ వార్షికోత్సవ రన్ ఏస్ బిల్డర్స్ ఈస్ట్ హైదరాబాద్ హాఫ్ మారథాన్ జరిగే హాఫ్ మారథాన్ వాల్ పోస్టర్ ను డా.వరద రాజులు,మురళీకృష్ణ ఆవిష్కరించారు. ఉప్పల్ భగత్ శిల్పారామం పార్క్ లో ఆదివారం నాడు ఈ పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా డా.వరద రాజులు, మురళీకృష్ణ లు మాట్లాడుతూ మారథాన్ లో పరుగెత్తండి, ఆరోగ్యంగా జీవించండి యునిసెంట్ స్కూల్, వనస్థలి హిల్స్, నాగోల్ నుడి 5%ని, 10ని, 16ని, 21ని% (అన్‌బైమ్డ్ రన్) హాఫ్ మారథాన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఉప్పల్,నాగోల్, రామంతపూర్ పట్టణ పరిసర ప్రాంతాల యువతి యువకులు ఆన్లైన్ లింక్ ద్వారా పేరు రిజిస్టర్ చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ఒక పండుగ వాతావరణం లో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ రన్నర్స్ గ్రూప్ మెంటార్స్ వెంకట్ అంకం,గిరి కొలనుపాక,సుందర్ నగేష్ కామపంతుల,తాటికొండ ఆంజనేయులు,మోహన్, చిరంజీవి,సాంబశివ, ప్రశాంత్, శ్రీనివాస గట్టు,ప్రభాత్, విజేగీష,సునీత, ఉదయ్ ఆనంద్ రామన్.జగదీశ్వరి, నరసింహారావు, వినోద, రాజేష్ రెడ్డి, భవాని, నీలిమ, యాదగిరి, నరేష్, తనియా.శ్రీనివాస్ పొన్న,నాంపల్లి అనిల్ కుమార్, డాక్టర్ ప్రసాద్, ఎల్బీనగర్ రన్నర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్

**డిసెంబర్ 1 తెలుగు వెలుగు**

శంకర్‌పల్లి మున్సిపాల్టీ పరిధిలో ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం 7, 12 వ వార్డులలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ శంకర్పల్లి మున్సిపల్ లో అభివృద్ధి పనులు చేయడం సంతోషంగా ఉందని దీనికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించడం జరిగింది మరియు వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదిగి..దేశ సేవ చేయాలి

**ముఫ్తి ఏతేమాదుల్ హాఖ్ పిలుపు**

**నవాబ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్**

కరీంనగర్ తెలుగు వెలుగుడిసెంబర్ 1

విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశసేవ చేయాలని..విద్యార్థుల నైపుణ్యం ప్రదర్శించేందుకు సైన్స్ ఫెయిర్ లు వేదిక కావాలని జమియతుల్ ఉలేమా జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఏతేమాదుల్ హాఖ్ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ముకరం పురాలో గల నవాబ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను ముఫ్తి ఏతేమాదుల్ హాఖ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ లాంటి వేదికలు ఎంతగానే తోడ్పడతాయన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన విషయలను అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఏదో ఓ రంగంపై ఆసక్తి ఉంటుందని దాని గుర్తించి ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారిలోని ప్రతిభను గుర్తించాలన్నారు. ప్రతి విషయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన విషయలను ఆకళింపు చేసుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. నవాబ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ డాక్టర్ ఫసియోద్దీన్ నవాబ్ మాట్లాడుతూ'భవిష్యత్తులో సాధించబోయే విజయాలకు సజనాత్మకత అనేది తాళం చెవిలాంటిదని.. ప్రాథమిక దశలోనే విద్యార్థులలోని సజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికితీయాలని..' అని మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారని చెప్పారు. ఆ దిశగా సాగే ప్రయత్నాల్లో భాగంగానే నవాబ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల్లో సృజనను వెలికితీసేందుకు ఏటా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోందన్నారు. సైన్స్లో వినూత్నమైన ప్రయోగాలతో విద్యార్థులూ తమలోని సజనాత్మకతను చాటుకుంటున్నారని వివరించారు. దాదాపు 300కు పైగా ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు చూపరులను ఆకట్టుకున్నాయి.



ఈ కార్యక్రమంలో నవాబ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ మునువరుద్దీన్, డాక్టర్ బషీర్, హాఫీజ్ వసీముద్దీన్, హబీబుర్రహ్మాన్, అబ్దుల్ జమీల్, ఖాజా మంజూర్అలీ, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత స్వతంత్ర సమ్మర యోధుడు షహీద్ టిప్పు సుల్తాన్ జయంతి వేడుకలు

**- ఏ కే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ ఆధ్వర్యంలో**

రామచంద్రపురం : డిసెంబర్ 01, తెలుగు వెలుగు:

ఆదివారం రోజు రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ గాజుల బాబు చౌరస్తా మెయిన్ షాపింగ్ సెంటర్లో షేరే హింద్ హజరత్ టిప్పు సుల్తాన్ రహమతుల్లా అలై జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీటీసీ సెక్రెటరీ షేక్ అబ్దుల్ గని, ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్, రిహాన్ ఖాన్, షేక్ అబ్దుల్ గఫార్, మల్లేష్ యాదవ్, శివ కుమార్, డాక్టర్ ఎమ్మెస్ రావు, సయ్యద్ ఇర్ఫాన్, అబ్దుల్ సమీ, ఎండి అజీమ్, అబ్దుల్ సత్తార్, ఎండి జఫూర్ తదితరులు పాల్గొని టిప్పు సుల్తాన్ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది.



## పోటీ పరీక్షలు భవిష్యత్తులో విద్యార్థులకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి

**- ఎంఈవో లింగాల కుమారస్వామి**

(తెలుగు వెలుగు మొగుళ్ళపల్లి మండలం)

రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై విద్యార్థినీ, విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎంఈవో నల్లాల కుమారస్వామి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పోటీ పరీక్షల్లో విద్యార్థినీ, విద్యార్థులు చురుగ్గా పాల్గొని ప్రతిభ కనబరచాలన్నారు. ఈ పోటీ పరీక్షలు భవిష్యత్తులో మార్గదర్శకాలుగా నిలుస్తాయన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలనే దృక్పథాన్ని అలవర్చుకుని గెలుపునకు పునాదులు వేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జిల్లా స్థాయిలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి చదువుకున్న పాఠశాలకు, విద్య నేర్పిన గురువులకు, కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలలో మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన పట్టెం ధరణిధర్, ద్వితీయ స్థానం పొందిన బూర అశ్రుత, తృతీయ స్థానం పొందిన బొడ్డు సాయి కిరణ్ లకు బహుమతులను అందించి, వారిని అభినందించి, ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి వెంకన్న, డి చంద్రయ్య, శ్రావణి, ఎం ఆర్ సీ సిబ్బంది చంద్రమౌళి, వేణు, సదయ్య, శివకుమార్, అనిల్ కుమార్, వసంత, రాజయ్య, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ బోర్డును కాపాడుకుందాం

**- జిల్లా అధ్యక్షుడు వేర్పుల. మల్లికార్జున్.**

తెలుగు వెలుగు :పినపాక

సారపాక: తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కాపాడుకోవడానికి భవన నిర్మాణ కార్మికులు కదిలి రావాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు వేల్పుల మల్లికార్జున్ కార్మికులను కోరారు ఆదివారం ఉదయం సారపాక కపర్తిభవన్లో వీరామల్ల శివ అధ్యక్షతన జరిగిన పట్టణ బవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు బడా బహుళ జాతి కార్పొరేట్ ఇన్సూరెన్స కంపెనీలకి టెండర్ ద్వారా ధారాధక్తం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను కార్మికులు పోరాటాల ద్వారా తిప్పి కొట్టాలని ఆయన కోరారు ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు వల్లపాక వెంకటేశ్వర్లు నాయకులు రసూల్ జమీల్ తులసి రమణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు




## ప్రణాళికాబద్ధంగా కాలనీల అభివృద్ధి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- సీసీ రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయల సొంత నిధులు.**

అమీన్పూర్ : డిసెంబర్ 01, తెలుగు వెలుగు:

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సాయి యాక్సిస్ హోమ్స్ కాలనీలో 60 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆదివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాలు పట్టణాలుగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. అమీన్పూర్ మండల పరిధిలోని గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడం మూలంగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు కావడంతో పాటు అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుందని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే జీఎంఆర్ 10 లక్షల రూపాయల సొంత నిధులను అందించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ**

**ర్యాలీ ప్రారంభించిన డాక్టర్ వి. విజయ లక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ**

**ఎయిడ్స్ వ్యాధి 5వ స్థానంలో తెలంగాణ**

**ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించండి... ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సరైన చికిత్సలు అందించండి**

**మాట్లాడటం వలన, కరచాలము చేయడం వలన, కలసి తిరగడం వలన, కౌగలించుకోవడం వలన మరియు కలసి భోజనం చేయడం వలన ఎయిడ్స్ వ్యాధి రాదు**

తెలుగు వెలుగు షాద్ నగర్, డిసెంబర్ 2:

ఆదివారం రోజు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ, డాక్టర్ వి. విజయలక్ష్మి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఫరూక్ నగర్ లోని గాంధీ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించి తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఈ ర్యాలీలో హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు ఎయిడ్స్ డే కు సంబంధించిన స్లోగన్లు చెప్పుతూ, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ డిప్యూటీ డిఎం ఎన్ హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం గురించి మాట్లాడుతూ

భారతదేశంలో మొదటి స్థానంలో మిజోరం, రెండవ స్థానంలో నాగాలాండ్, మూడవ స్థానంలో మణిపూర్, నాలుగవ స్థానము ఆంధ్రప్రదేశ్ మరియు ఐదవ స్థానంలో మన తెలంగాణ ఉందంటూ, ప్రజలందరూ ఎయిడ్స్ వ్యాధి గురించి అవగాహన కలిగి ఉండి, అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. తెలంగాణలో వైద్య సిబ్బంది ఎయిడ్స్ వ్యాధిపై ఇంకా సంపూర్ణమైన అవగాహన ప్రజలకు కల్పించాలని, ర్యాలీకి వచ్చిన ఏఎన్ఎంలకు మరియు ఆశలకు చెప్పారు. ఎయిడ్స్ వ్యాధి వచ్చినవాళ్లు సరైన చికిత్స తీసుకుంటే భయపడవలసిన అవసరం లేదు అని తెలియజేశారు. తదుపరి హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సురక్షితము లేని శృంగారం ( సంభోగము) వలన, కలుషితమైన రక్తము మరియు సూదుల వలన వస్తుందని తెలియజేశారు , ఎయిడ్స్ వ్యాధితో కూడిన స్త్రీ గర్భము ధరించినట్లయితే పుట్టబోయే బిడ్డకు కూడా తల్లి ద్వారా ఎయిడ్స్ వ్యాధి వ్యాపిస్తుందని చెప్పారు. కానీ ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారితో మాట్లాడటం వలన, కరచాలము చేయడం వలన, కలసి తిరగడం వలన, కౌగలించుకోవడం వలన మరియు కలసి భోజనం చేయడం వలన ఎయిడ్స్ వ్యాధి రాదు అని జే శ్రీనివాసులు తెలియజేశారు.. ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించే బాధ్యత మన అందరి పైన ఉంది అని ఏఎన్ఎం లకు ఆశాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు, ఎమ్. ఎల్. హెచ్ పి వైద్య అధికారిణి ప్రవీణ, హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, చంద్రకళ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్, మరియు రమేష్, రవికుమార్, మల్లేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము బూర్గుల మరియు చించోడు ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.








## మొగుళ్లపల్లి మండల కేంద్రానికి అంబులెన్స్ వచ్చేనా..?

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్**

(తెలుగు వెలుగుమొగలపల్లి మండలం)



ఈ నెల రెండు తారీఖున రాష్ట్రవ్యాప్తంగా 108 అంబులెన్సులు 213 కొత్తగా రిలీజ్ కాబోతున్నాయి సీఎం గారి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నారు భూపాలపల్లి జయశంకర్ జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి 108 అంబులెన్స్ వచ్చేనా అని అనుమానంగా ఉంది వెనుకబడిన మండలానికి కేంద్రానికి తప్పకుండా నిరుపేదలకు సౌకర్యంగా 108 అంబులెన్సు కేటాయించాలని జిల్లా కలెక్టర్ డిమాండ్ చేస్తా ఉన్నాం నిరుపేదలు ప్రభుత్వ దావకానకు పోవాలంటే చాలా ఇబ్బంది పడతా ఉన్నారు మొగుళ్ళపల్లి నుండి చిట్యాల కు రావాలన్న అక్కడనుండి భూపాలపల్లికి వంద పడకల ఆసుపత్రికి పోవాలన్న నిరుపేద ప్రజలు ప్రైవేట్ వెహికల్స్ మీద ఆధారపడి పరిస్థితి ఉన్నది. డబ్బులు లేక వైద్యం సరిగా అందగా నిరుపేదల అల్లాడిపోతున్నారు తక్షణమే రేపు మన జిల్లాకు మొగుళ్లపల్లి మండలానికి 108 అంబులెన్స్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు

# క్వింటాకు 500 బోనస్‌తో రైతుల కళ్ళల్లో వెల్లివిరిసిన ఆనందం.

## వ్యవసాయమంటే దండగ కాదు..

## పండుగ అని నిరూపించిన ఘనత కాంగ్రెస్‌దే

**తెలుగు వెలుగు ప్రతినిధి**



11 నెలల్లో రైతుల సంక్షేమానికి 54,280 కోట్లు ఖర్చు చేసి,ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి, రైతులకు అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రమేష్ అన్నారు. ఏకకాలంలో 22.5 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని, 2 లక్షలకు పై బడి ఉండి రుణమాఫీ అందని రైతులకు కూడా మిగిలిన 13 వేల కొట్లరూపాయలు త్వరలో మాఫీ అవ్వనుంది. చిన్న చిన్న సాంకేతిక లోపాలతో మాఫీ ఆగిన రైతులకు సుమారు 2800 కోట్లు రైతు పండగ సంధర్భంగా విడుదల చేయటం రేవంత్ సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనం.

రైతుల ఆదాయం పెంచే దిశలో ప్రజాప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుంది. సాంకేతికత తో కూడిన వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు యాంత్రిక భాగస్వామ్యాన్ని పెంచే దిశలో సబ్సిడీ పై వరి నాటు వేసే మిషన్లు, ట్రాక్టర్లు లాంటి యంత్రాలు అందుబాటులోకి తేవడం, మందుల పిచికారీ కి డ్రోన్లను అందుబాటులోకి తెచ్చే ఆలోచనలో రేవంత్ సర్కార్ ఉన్నది. ఈ వానకాలం సీజన్‌లో సుమారు 67 లక్షల ఎకరాల్లో, 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తెలంగాణ రైతాంగం పండించిందన్నారు.పండిన ప్రతి గింజనూ కొనే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్నది.రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణకు 8 వేల కేంద్రాలను ప్రారంభించటం జరిగింది.ఇప్పటివరకు నాలుగున్నర లక్షల మంది రైతుల నుంచి సుమారు 26 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రైతుల ఖాతాల్లో 5 వేల కోట్ల రూపాయలు జమ చేయటం జరిగింది వరి వేస్తే ఉరి అని గత ప్రభుత్వం రైతులను బెదిరించింది :వరి వేస్తే ఉరి కాదు.. సిరి అని ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింది. అన్న మాట ప్రకారం సన్న వడ్లు పండించిన రైతులకు, క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి హామీ నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.

వరి మాత్రమే కాదు, కంది, శనగ, జొన్న, సోయాబీన్ వంటి పంటలకు మద్ధతు ధర ప్రకటించి, కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.

# విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - ఏనుగుల వెంకటరెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలో తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి,కోడెబోయిన రవి విచ్చేశారు.జిల్లా బీజేపీ నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రతీ చేతివృత్తి కార్మికులు వినియోగించుకొని లబ్ది పొందాలని అలాగే ఇప్పటివరకు మండలంలోసుమారు 400 వందలమంది చెతివృత్తి దారులకు అవగాహన కల్పించి లబ్దిపొందించమని అలాగే మండలంలో అందరూ ఈ పదకమే కాకుండా కేంద్రప్రభుత్వం అందిస్తున్న అన్నిపదకాలను వినియోగించుకొని ప్రజలు ఆర్దికంగా అభివృద్ధి చెందాలని కేంద్రప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రికల్ యూనియన్ మండల అధ్యక్షులు కడారి కృష్ణ, సెక్రటరీ ఆకుల రఘు,కోశాధికారి తామరపల్లి పాండు,జిల్లా కార్యదర్శి కడారీ బాబ్జీ,హనుమంతు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యను ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్ని ఉద్యోగ విభాగాల్లో ముందుండాలి.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్.

## దివ్యను నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో సన్మానం.

**తొర్రూరు 01 డిసెంబర్ తెలుగు వెలుగు:**

ప్రతి యువతి లింగాల దివ్య ను ఆదర్శంగా తీసుకొని అన్ని ఉద్యోగ విభాగాల్లో ముందుండేలా కృషిచేసి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ ఆకాంక్షించారు. ఆదివారం తొర్రూరు మండలం అమ్మపురం గ్రామంలో లింగాల దివ్య, తల్లిదండ్రులు శంకర్, రేణుక, దంపతులకు జన్మించిన దివ్యను నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా, జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్, టీం సభ్యులు కలిసి వారి స్వగృహంలో సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళపెల్లి హుస్సేన్ మాట్లాడుతూ డిఆర్ఎస్ కాలేజీ పత్తేపురంలో డీఈడీ పూర్తి చేసి తర్వాత కోచింగ్ తీసుకొని ఏఆర్ కానిస్టేబుల్ గా 2023 ఎగ్జామినేషన్ లో ఉత్తీర్ణత సాధించి.. 2024 ఫిబ్రవరిలో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అవడంతో పాటు ట్రైనింగ్ కూడా కంప్లీట్ చేసుకుని ఉద్యోగాలలో పనిచేస్తున్న దివ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కూతురు పుట్టిన ప్రతి తల్లిదండ్రులు శంకర్ రేణుక లాగా కూతురు పుట్టింది కదా అని అదే పడకుండా తమ కూతురుకు ధైర్యాన్ని నింపుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రతి తల్లి తండ్రి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ ధర్మేశ్వర్ రావు, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్వేత, జాయింట్ సెక్రెటరీ మడిపిద్ది సంధ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మన వంటగది.. మన బాధ్యత..

## ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీల వంటల పోటీలు

## గ్యాస్ ప్రమాదాలపై అవగాహన కోసం పోటీలు

## పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు

**కరీంనగర్ తెలుగు వెలుగు**

**డిసెంబర్ 1 :-**

మన వంటగది.. మన బాధ్యత..

నినాదంతో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్ పి జి) వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రంగ ఆయిల్ కంపనీలు ఐఒసియల్, హెచ్పీసీయల్,బిపిసియల్ దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో వంటల పోటీలకు శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా కరీంనగర్ గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఆదివారం వంటల పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వంట చేసే సమయంలో గ్యాస్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రత,అనే అంశాలను న్యాయనిర్ణేతలు పరిశీలించారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఐఓసియల్ కరీంనగర్ విక్రయ అధికారి మిట్ట మహేశ్ మాట్లాడుతూ యల్పీజి వాడకంలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా వుండలన్నదే ప్రభుత్వ నినాదమని, అందుకే మన వంటగది మన భాద్యత అనే నినాదంతో దేశ వ్యాప్తంగా ఈ వంటలపోటీలను వివిధ ఆయిల్ కంపనీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.వంటగది భద్రత కొరకు ఐదు సూత్రాలు పాటించాలని, అందులో సిలిండర్ తీసుకునేటప్పుడు ప్రీ డెలివరీ చెక్,స్టౌ ప్లాట్ఫాంపై వుంచడం,వంటపని తరతవా రెగ్యులేటర్ ఆప్ చేయడం, లీకేజి జరిగినప్పుడు 1906 టోల్ ప్రీ నంబరుకు ఫిర్యాదు చేయడం, ఎల్లప్పుడూ సురక్ష రబ్బరు ట్యూబ్ వాడడం ముఖ్యాంశాలుగా గుర్తించాలని కోరారు.

సీనియర్ యల్పీజి డీలర్ హుజురాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీస్ అధినేత పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ యల్పీజి పట్ల కస్టమర్లకు అవగాహన కల్పించేందుకు గత ఎప్రిల్ నుండి బియస్సి ప్రాథమిక భద్రతా తనిఖీల పేర డెలివరీ సిబ్బంది ఎనిమిది అంశాలతో కూడిన ప్రశ్నావళి ద్వారా ఇంటింటికి తిరిగి భద్రతా తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. ఇది పూర్తిగా ఉచితమని చెప్పారు.

కస్టమర్లు విధిగా సురక్ష రబ్బరు ట్యూబు మార్చుకోవాలని దాని కాలపరిమితి ఐదు సంవత్సరాలు ఉంటుందన్నారు. 190 రూపాయల విలువచేసే సురక్ష రబ్బర్ ట్యూబు 150 రూపాయలకే వినియోగదారులకు అందిస్తున్నామని తెలిపారు. ప్రశాంత్ ఎంటర్‌ప్రైజ్ భాగస్వామ్యంలో ప్రభుత్వ రంగ ఆయిల్ కంపనీల పిలుపు మేరకు నిర్వహించిన మన వంటగది మన బాధ్యత కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలకు అభినందనలు తెలిపారు. తెలంగాణ యల్పీజి డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హరిక్రిష్ణ మాట్లాడుతూ గ్యాస్ ప్రమాదాలు జరగకుండా కస్టమర్లకు అవగాహన కల్పించే చొరవ డెలివరీ సిబ్బంది తీసుకోవాలని, సిలిండర్ల జారీచేసేప్పుడు ప్రాథమిక డెలివరీ చెక్ నిర్వహించాలని కోరారు.స్థానిక ప్రశాంత్ ఇండేన్ డీలర్ బొమ్మ రాధక్రిష్ణ కార్యక్రమ ప్రాధాన్యత వివరించారు.

ఈ కార్యక్రమంలో కళ్యాణి హరికిషన్ నేదునూరి,మునిపల్లి ఫణిత,చైతన్య న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి గ్యాస్ వాడకంలో నియమాలను పాటించిన వారిలో ముగ్గురిని బహుమతులకు ఎంపిక చేశారు.పుష్కరిణి,రమాదేవి,సునీత ఈ పోటీలలో ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు.పోటీలలో పాల్గొన్న మహిళలకు గ్యాస్ స్టౌలనం ప్రశాంత్ గ్యాస్ ప్రోత్సాహకంగా అందించింది.సీనియర్ డీలర్లు దీన్ దయల్,రాజిరెడ్డి,అంజయ్య,జగన్‌రాము, మల్లేశం,సర్ధార్ సింగ్ రాజు,సమ్మక్క,సీనియర్ కస్టమర్ రమేశ్, స్టాఫ్‌పవన్,దేవేందర్,సాయి,మనోజ్ ప్రభు, శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక భద్రతా తనిఖీలు ఎక్కువగా నిర్వహించిన డెలివరీ సిబ్బందికి మెమొంటోలు అందచేశారు.



# హైడ్రా పోలీస్ స్టేషన్ ల ముచ్చట దేవుడెరుగు గాని ముందు ప్రజల్లో అవగాహన కల్పించండి

## హైడ్రా ను స్వాగతిస్తాం... పోలీస్ స్టేషన్ల సంఖ్య పెంచి...లా అండ్ ఆర్డర్ ను పటిష్టపరచండి

## గత 50 సంవత్సరాలకు పైగా ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించింది కాంగ్రెస్ పాలకులే కదా

## మీ అధికారులు, మీ ప్రజా ప్రతినిధులు ఇచ్చిన పర్మిషన్లతోనే కదా ఆక్రమణలు జరిగింది

## గత ప్రభుత్వ పాలనను కాదని మిమ్మల్ని ఎన్నుకున్నది కేవలం ఇండ్లు కూల్చడానికేనా

## తప్పుడు పర్మిషన్లు ఇప్పించిన ప్రజా ప్రతినిధులు, ఇచ్చిన అధికారులపై చర్యలు లేకుండా అమాయకపు ప్రజలపై మీ దౌర్జన్యమా

## లోలోపల జీవోలు సృష్టించుకుని ప్రజలపై రుద్దడం ఎంతవరకు సమంజసం

## భాజపా జిల్లా కార్యవర్గ సభ్యుడు మఠం ఋషికేష్

**తెలుగు వెలుగు షాద్ నగర్,**

**డిసెంబర్ 2:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైడ్రాను స్వాగతిస్తాం కానీ హైడ్రా కమీషనర్ రంగనాథ్ చెప్పినట్టుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నగరానికి హైడ్రాను విస్తరించే ముందు లా అండ్ ఆర్డర్ శాంతిభద్రతలను చేపట్టే పోలీస్ స్టేషన్లను పెంచాలి. కొత్త మున్సిపాలిటీలు కొత్త మండలాలు ఏర్పడిన తర్వాత ఇప్పటికీ సరైన పోలీస్ సిబ్బంది లేక ల్యాండ్ ఆర్డర్ వ్యవస్థ సరిగ్గా పనిచేయని పరిస్థితి. గత 50 సంవత్సరాలకు పైగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరియు ప్రస్తుత తెలంగాణ రాష్ట్రాన్ని పాలించింది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఇచ్చిన పర్మిషన్లతోనే కదా చెరువులు, నాళాలు కబ్జాకు గురైంది మరి రేవంత్ రెడ్డి వచ్చి సంవత్సరకాలం పూర్తవకముందే యుద్ధ ప్రాతిపదికన హైడ్రాలాంటి భూతాన్ని ప్రజలపైకి ఒకసారిగా వదిలి తాము నివసిస్తున్న ఇళ్లను రాత్రికి రాత్రి కూల్చివేయడం ఎంతవరకు సమంజసం. గత పది సంవత్సరాల కాలం పాటు అధికారం నడిపించిన బీఆర్ఎస్ ను ప్రజలు పక్కకు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నది ఇండ్లను కూల్చడానికేనా అని సామాన్య ప్రజలు సైతం ఇవాళ ప్రశ్నిస్తున్నారు. ఆనాడు తప్పుడు పర్మిషన్లు ఇచ్చిన అధికారులకు తెలవదా ఇవన్నీ కూడా అనధికారికంగా చేశామని అప్పుడిచ్చిన తప్పుడు పర్మిషన్లకు ఇప్పుడు కూల్చివేతలు ఎంతవరకు సమంజసం, వీలైతే ఒక కమిషన్ వేసి అప్పటి అధికారుల జాబితా మరియు ప్రజాప్రతినిధుల జాబితా తీసి వాళ్లందరి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సింది పోయి అమాయకులైన సామాన్య ప్రజలపై మీ దాదాగిరి చేస్తున్నారు. కొంత మంది వ్యాపారస్తులు, ప్రభుత్వాధికారులు కలిసి చేసిన తప్పుకు వేల మంది ప్రజల ఇండ్ల స్థలాలను కూల్చివేసి వారిని రోడ్డుపై పడేయడం ప్రభుత్వ లక్ష్యమా అని ప్రశ్నిస్తున్నాం. హైడ్రాను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే ముందు ప్రస్తుత ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇతర అధికారులు తాము నిర్మించుకుంటున్న భవనాలను ఆదర్శవంతంగా పక్క ప్రభుత్వ అనుమతులతో, ప్రభుత్వ నియమాలను పాటిస్తూ ఇతరులకు చెప్పండి. ప్రతి నగరంలో హైడ్రా పోలీస్ స్టేషన్లు పెడతామని చెబుతున్న కమిషనర్ రంగనాథ్ గారు ముందు హైదరాబాద్ జిహెచ్ఎంసి లో నివసిస్తున్న ప్రజలకు మరియు ఇతర మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో నివసిస్తున్న ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాల్సిందిగా గత ప్రభుత్వంలో ఒక వ్యక్తి తన కుటుంబం నివసించడానికి ఇల్లు కట్టుకోవడానికి ఒక మున్సిపాలిటీకి, జిహెచ్ఎంసి కు వెళ్లి ఆఫ్లైన్లో పర్మిషన్ తెచ్చుకునే వ్యవస్థ ఉండేది కానీ 2020 సంవత్సరం నుండి టీఎస్ బి పాస్, సింగల్ విండో, మరియు హెచ్ఎండిఏ పరిధిలో ఆన్లైన్ ద్వారా ఇండ్లకు సంబంధించిన పర్మిషన్లు గాని అపార్ట్మెంట్లకు పరిమిషన్ ఇస్తున్న ప్రభుత్వం ప్రభుత్వం కాలానుగుణంగా చేయబోయే మార్పులకు కాను ముందస్తుగా అవగాహన సదస్సులు, వాహనాల ద్వారా అనౌన్స్మెంట్లను పెట్టి వారికి ఒక పద్ధతి ప్రకారం అర్థమైన విధంగా చెప్పకుండా ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు మీలో మీరే కూర్చొని చట్టాలను రూపొందించి జీవోలను విడుదల చేసి అమాయకులైన ప్రజల మీద రుద్దడం ఎంతవరకు సమంజసం అని బిజెపి యువ నాయకులు మఠం ఋషికేష్ ప్రశ్నిస్తున్నారు.






# మౌలిక సదుపాయాల రూపకల్పనలో అధికారులు పాలకవర్గం అవినీతి

## షాద్ నగర్ మున్సిపల్ నిధుల కేటాయింపులపై విచారణ జరపండి

## బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్

## అడ్డగోలు నిధుల కేటాయింపు పై విజిలెన్స్ శాఖ స్పందించాలి

## పన్నుల వసూళ్లలో కూడా అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు

## చిన్న పనికి కూడా పెద్ద బిల్లులు పెట్టిన దాఖలాలపై విచారణ జరగాలి

**తెలుగు వెలుగు షాద్ నగర్,**

**డిసెంబర్ 2:**

షాద్ నగర్ మున్సిపల్ నిధుల కేటాయింపులపై ప్రభుత్వం ప్రత్యేక విచారణ జరిపించాలని, ప్రజల వద్ద వివిధ పన్నుల ద్వారా వసూలు చేసిన అనేక రకాల డబ్బులను నిధుల రూపంలో ఉంటే వాటి ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన పాలకులు, అధికారులు తమ హోదాల కోసం అలంకరణలు, హంగులు, ఆర్భాటాల కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుండడం దారుణమని బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ప్రముఖ న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. షాద్ నగర్ మున్సిపాలిటీకి సంబంధించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇతర మౌలిక సదుపాయాల రూపకల్పనలో అధికారులు పాలకవర్గం అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు విమర్శలు వస్తున్నాయని దీనిపై విజిలెన్స్ అధికారులు ఇంకా సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి మొత్తం నిధుల కేటాయింపు పై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. పట్టణంలో భారీ జాతీయ జెండా ఏర్పాటు అంశంలో 35 లక్షల రూపాయలు ఎజెండాగా పెట్టి ఏకపక్షంగా కొందరు తీర్మానం చేసుకుంటున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చిందని అనేక కాలనీల్లో పట్టణంలో మౌలిక సదుపాయాలు లేక అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, సిసి రోడ్లు ఇంకా ఎన్నో సమస్యలు నెలకొని ఉంటే కేవలం ఒక జాతీయ జెండా పేరు పై ఇలా 35 లక్షల రూపాయలు ఖర్చు పెడుతుంటే పరిస్థితి ఏం కావాలని ప్రశ్నించారు. ప్రజల నుండి పన్నుల రూపంలో ఎన్నో కోట్ల రూపాయలు మున్సిపాలిటీకి సమకూరుతుంటే అధికారులు పాలకవర్గాలు కుమ్మక్కై ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడుతున్నారని జవాబుదారీతనం లేకుండా అందిన కాడికి దోచుకుంటున్నారని దొడ్డి శ్రీనివాస్ విమర్శించారు. హంగులు ఆర్భాటాల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే మున్సిపల్ అవినీతి అక్రమాలపై ఉన్నత అధికారులపై న్యాయపోరాటం కూడా చేస్తామని వీలైతే న్యాయస్థానాల ద్వారా వీరి భరతం పడతామని హెచ్చరించారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పేరిట ఇప్పటివరకు అడ్డగోలుగా ప్రజల ధనం నుండి రాబట్టుకున్న విషయాలను వాటికి సంబంధించిన ఎజెండాలను అన్నింటిని కూలంకుషంగా పరిశీలించి వాటిని దిగమింగితే స్థానిక పాలకుల నుండి కక్కిస్తామని దొడ్డి శ్రీనివాస్ హెచ్చరించారు. ఇప్పటివరకు జరిగిన అవినీతి అక్రమాలను వెలికితీస్తామని షాద్ నగర్ మున్సిపాలిటీలో జరుగుతున్న ఈ తతంగాలపై బహుజన సమాజ్ పార్టీ అన్ని లెక్కలను బయటకు తీస్తుందని ఎవరిని ఉపేక్షించే పరిస్థితి లేదని శ్రీనివాస్ హెచ్చరించారు. పన్నుల వసూళ్ల విషయంలో కూడా కొన్ని అవకతవకలు జరిగాయి అన్న సమాచారం తమ వద్ద ఉందని, చిన్న పనికి కూడా పెద్ద ఎత్తున బిల్లులు పెట్టి ఎక్కువ మొత్తంలో నిధులు డ్రా చేసినట్లు కొన్ని ఆధారాలు లభించాయని వాటిని కూడా విజిలెన్స్ ఇతర ఉన్నత శాఖ అధికారులకు వివరిస్తామని హెచ్చరించారు..

